అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :13 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 16 - సెప్టెంబర్ - 2025

### 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం..

**రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు కాలేజీలకు సెలవులు

కాంగ్రెస్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోంది

తెలంగాణ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి.

# రాష్ట్రంలో వీధిదీపాల నిర్వహణకు కొత్త దిశ..

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...

- రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవా
- అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు
- వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.
- రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు.
- ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్



మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం

: రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఐసీసీసీ (ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్)లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

2లో

### మంచిర్యాలలో "వందే భారత్" రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



- భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తోం
- జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది.
- తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది
- ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నా
- నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు.

2లో

: మంచిర్యాల నుండి "వందే భారత్" హాల్టింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిన సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా వచ్చారు.

### కుండపోత, మరో రెండు రోజులు - ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..!!



తెలుగు రాష్ట్రాల పై వరుణుడి ప్రతాపం కొనసాగు తోంది. పలు ప్రాంతాల్లో కుండపోత వానలు కొన సాగుతున్నాయి. గుం టూరు లో రికార్డు స్థాయిలో వర్ష పాతం నమో దైంది. హైదరా బాద్ నగరం తడిసి ముద్దయింది. ఏడాది అంచ నాలకు మించి వర్షాన్ని ఇచ్చిన నైరుతి రుతు పవనాలు ఆది వారం పశ్చిమ రాజస్థాన్ లోని పలు ప్రాంతాల నుంచి నిష్క్రమించాయి.

### మిస్ ఇండియాగా మెరిసి..

**ఆర్మీ ఆఫీసర్‌గా దేశ సేవకు సిద్ధమైన బ్యూటీ క్వీన్**



మాజీ మిస్ ఇంటర్నేషనల్ ఇండియా కాషిశ్ మెత్వానీ

భారత సైన్యంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతల స్వీకరణ

గ్లామర్ ప్రపంచాన్ని వీడి దేశ సేవకే ప్రాధాన్యత

సీడీఎస్ పరీక్షలో ఆల్ ఇండియా రెండో ర్యాంకు

కిరీటం గుర్తింపునిస్తే, యూనిఫాం లక్ష్యాన్నిచ్చిందని వెల్లడి

### అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..

**భారత్‌పై రష్యా కీలక వ్యాఖ్యలు**



భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం

భారత్‌కు అండగా నిలిచిన రష్యా

తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో

అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్


## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు

రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు.

వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీషియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి

మొత్తానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 మొత్తం చెల్లుబాటు అవుతుంది

చట్టం రాజ్యాంగబద్ధమనే అనుమానాన్ని ఎల్లప్పుడూ ముందు ఉంచుతాం




వక్ఫ్ చట్ట సవరణ 2025 ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. మతపరమైన ఆస్తుల పరిరక్షణ పేరుతో చేసిన ఈ సవరణలు ఇప్పుడు రాజ్యాంగబద్ధతపైనే సందేహాలు రేపుతున్నాయి.తాజాగా, ఈ చట్టంలోని కొన్ని కీలక సెక్షన్లపై సుప్రీంకోర్టు మిగతా..2లో

## నాలాపై ఉన్న 145 ఇళ్లు..

# అడ్డుగా ఉన్న ఇళ్లు తొలగిస్తాం..!

భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు

వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలి

2లో



: హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### యూరియా వాడకంతో క్యాన్సర్ ముప్పు: సీఎం చంద్రబాబు హెచ్చరిక




- యూరియా అతివాడకంతో క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయన్న సీఎం చంద్రబాబు
- ఏపీలో టాప్-5 వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటిగా ఉందని వెల్లడి
- ఇదే పరిస్థితి కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1 అవుతామని ఆందోళన
- వచ్చే ఏడాది నుంచి అవసరమైన మేరకే యూరియా వినియోగం
- రైతులకు మైక్రో న్యూట్రియంట్స్‌ను సప్లిమెంట్లుగా ఇవ్వాలని సూచన
- యూరియా దుష్ప్రభావాలపై పంజాబ్‌ను కేస్ స్టడీగా తీసుకోవాలన్న సీఎం

## పనితీరు బాగుంటేనే కొనసాగింపు..

# కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

**"ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే...**

- కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన
- సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా
- పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి
- సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష



2లో

"కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని మిగతా..2లో

### ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం: మంత్రి నారా లోకేశ్



మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితా విడుదల

ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి

ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ

సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ

అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు

## కుండపోత, మరో రెండు రోజులు - ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..!!

మొదటి పేజి తరువాయి

అటు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతోంది. ఫలితంగా రానున్న నాలుగు రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. మూడు రోజులు ముందుగానే ఈసారి రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమైంది. మరోవైపు ఆదివారం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. కాగా, కుండపోత వాన గుంటూరు నగరాన్ని వణికించింది. నగరంలో రెండు గంటల పాటు కుంభవృష్టి వర్షం కురిసింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపించాయి. అదే విధంగా హైదరాబాద్ తడిసి ముద్దైంది. రెండు రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా భారీవర్షాలు ముంచెత్తాయి. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 50 నుంచి 80 మిమీ వర్షపాతం నమోదైంది. ఇటు సాయంత్రం హైదరాబాద్‌లోనూ భారీ వర్షం కురిసింది. %+ఎవీజ% పరిధిలో మొత్తం 20 నుంచి 40 మిమీ వర్షపాతం నమోదైంది, ముఖ్యంగా జూబ్లీహిల్స్, మాదాపూర్, రాజేంద్ర నగర్, సికింద్రాబాద్, అమీర్‌పేట్‌లో 30 నుంచి 35 మిమీ వర్షం కురిసింది. నాలుగు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులు కూడా పడతాయని.. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. ముఖ్యంగా అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జోరువానతోపాటు పిడుగులు పడతాయని వెల్లడించింది. తెలంగాణ విషయానికొస్తే.. ఇవాళ రాష్ట్రం మొత్తానికి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణశాఖ. రాష్ట్రం అంతటా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. రుతుపవన ద్రోణి, అల్పపీడన ప్రభావంతో జోరువాన కురవడంతోపాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## మిస్ ఇండియాగా మెరిసి..
## ఆర్మీ ఆఫీసర్‌గా దేశ సేవకు సిద్ధమైన బ్యూటీ క్వీన్

గ్లామర్ ప్రపంచంలోని వెలుగుల నుంచి దేశ రక్షణ కోసం కఠినమైన సైనిక శిక్షణ వరకు.. మహారాష్ట్రకు చెందిన కాషిశ్ మెత్వానీ రెండు విభిన్నమైన కలలను నిజం చేసుకున్నారు. ఒకప్పుడు అందాల పోటీల్లో కిరీటాన్ని గెలుచుకున్న ఆమె, ఇప్పుడు భారత సైన్యంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు స్వీకరించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సెప్టెంబర్ 6న జరిగిన పాసింగ్-అవుట్ పరేడ్‌తో ఆమె అధికారికంగా సైన్యంలో చేరారు. పూణెకు చెందిన 24 ఏళ్ల కాషిశ్ మెత్వానీ, ఆర్మీ స్కూల్‌లో చదువుకున్నారు. చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లోనూ ముందుండేవారు. సైనిక దుస్తులపై ఉన్న ప్రేమతో కాలేజీలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో చేరారు. అక్కడ తన ప్రతిభతో అనతికాలంలోనే గుర్తింపు తెచ్చుకుని, న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే క్యాంప్‌లో 'బెస్ట్ క్యాడెట్' అవార్డును గెలుచుకున్నారు. "ఆ రోజు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా సత్కారం అందుకోవడం నా జీవితంలో మరిచిపోలేనిది. సైన్యంలో చేరాలనే నా లక్ష్యంపై అప్పుడే నాకు పూర్తి స్పష్టత వచ్చింది" అని కాషిశ్ గుర్తుచేసుకున్నారు. అయితే, ఫ్యాషన్ రంగంపై ఉన్న ఆసక్తితో ఆ వైపుగా కూడా అడుగులు వేశారు. 2023లో 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా' కిరీటాన్ని గెలుచుకున్నారు. ఈ విజయంతో ఆమెకు సినిమా, మోడలింగ్ రంగాల నుంచి ఎన్నో అవకాశాలు వచ్చాయి. కానీ, వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరించారు. "నా భవిష్యత్తు సైన్యంలోనే ఉందని నాకు తెలుసు. యూనిఫామ్ ధరించి దేశాన్ని రక్షించాలన్నదే నా అంతిమ లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు 2024లో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్ష రాసి, ఆల్ ఇండియా స్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. అనంతరం చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠినమైన శిక్షణ పూర్తి చేసుకుని, ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కార్ప్స్‌లో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారు. "సైనిక శిక్షణ చాలా కఠినంగా ఉన్నప్పటికీ, చిన్నప్పటి నుంచి అలవడిన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నన్ను నిలబెట్టాయి. కిరీటం నాకు గుర్తింపునిచ్చింది. కానీ, ఈ యూనిఫాం నా జీవితానికి ఒక లక్ష్యాన్ని ఇచ్చింది. దేశానికి సేవ చేయడమే నేను పొందిన అతిపెద్ద గౌరవం" అని కాషిశ్ మెత్వానీ తన ఆనందాన్ని పంచుకున్నారు.


## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..
## భారత్‌పై రష్యా కీలక వ్యాఖ్యలు

భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది. ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది. ఈ బంధం జాతీయ ప్రయోజనాల ఆధారంగా రూపుదిద్దుకుందని, బయటి శక్తుల ఆదేశాలతో కాదని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతిని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## యూరియా వాడకంతో
## క్యాన్సర్ ముప్పు: సీఎం చంద్రబాబు హెచ్చరిక

వ్యవసాయంలో యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని, యూరియా వాడకాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై జరిగిన సమీక్షలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన టాప్-5 వ్యాధుల్లో ఒకటిగా ఉందని ఆయన గుర్తుచేశారు. రైతులు అధిక దిగుబడి వస్తుందనే అపోహతో యూరియాను పరిమితికి మించి వాడుతున్నారని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో రాష్ట్రం దేశంలోనే నంబర్-1 స్థానానికి చేరుకునే ప్రమాదం ఉందని అన్నారు. ఈ ప్రమాదాన్ని నివారించేందుకు యూరియా వాడకంపై రైతుల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది నుంచి పంటలకు ఎంత అవసరమో అంతే పరిమాణంలో యూరియాను వినియోగించేలా చూడాలన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సూక్ష్మ పోషకాలను (మైక్రో న్యూట్రియంట్స్) రైతులకు సప్లిమెంట్ల రూపంలో అందించాలని స్పష్టం చేశారు. యూరియా ఎక్కువగా వాడితే అధిక పంట దిగుబడి వస్తుందనుకోవడం కేవలం అపోహ మాత్రమేనని చంద్రబాబు అన్నారు. యూరియా అతివాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అర్థం చేసుకోవడానికి పంజాబ్ రాష్ట్రాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం..
## రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్



: తెలంగాణ వ్యాప్తంగా కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు కాలేజీలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలన సేమ్.. ఇద్దరి పాలనతో ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు, తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీలకు వేల కోట్లు ఖర్చు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. పేద విద్యార్థుల కోసం కనీసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేయలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందని మండిపడ్డారు. కాగా, ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నగదు చెల్లించకపోవడంతో.. తెలంగాణ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

మొదటి పేజి తరువాయి



ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పాలనాపరమైన కీలక ఆదేశాలు

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో "వందే భారత్"
## రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర మంత్రి జి.వివేక్, స్థానిక ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని.. జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ సహకారంతోనే మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను కోరారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తోందన్నారు. 2019 ఫిబ్రవరిలో మొదటి "వందే భారత్" రైలు ప్రారంభమవ్వగా.. నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు. ఒక్కో వందే భారత్ రైలు తయారీకి 130 కోట్లు ఖర్చవుతుంది. మన రాష్ట్రంలో 5 వందే భారత్ రైళ్లు (సికింద్రాబాద్ - విశాఖపట్నం (2 రైళ్లు), సికింద్రాబాద్ - తిరుపతి (1 రైలు), కాచిగూడ - యశవంత్‌పూర్ (1 రైలు), సికింద్రాబాద్ - నాగపూర్ (1 రైలు)) నడుస్తున్నాయి. నేడు మన ప్రాంత ప్రజలకు సైతం నేటి నుంచి వందే భారత్ రైలు అందుబాటులోకి రావడం, నా చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. 2014 బడ్జెట్‌లో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ ఎంతో తెలుసా? 258 కోట్లు మాత్రమే. మరి నేడు ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ. 5,336 కోట్లు తెలంగాణలో రైల్వేలకు కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని రైల్వే స్టేషన్ల, రైల్వేల రూపురేఖలే మారిపోయినయని. ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని. సుమారు 4,353.26 కి.మీ. మేరకు పనులు వేగంగా కొనసాగనున్నాయని, వీటి నిర్మాణం కోసం దాదాపు 80 వేల కోట్ల రూపాయలకు పైగా కేంద్రం ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. ఇప్పటికే గత పదేళ్లలో కేంద్రం 42 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణలోని రైల్వేల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. 2014 ముందు వరకు భారతీయ రైల్వేలు, రైల్వే స్టేషన్ అంటే కంపు కొట్టే టాయిలెట్లు, అశుద్ధంతో నిండిపోయిన రైల్వే ట్రాక్‌లు, కనీస సౌకర్యాల్లేక ఇబ్బంది పడుతున్న జనం, ఎప్పుడు ట్రైన్ వస్తుందో తెలియక టెన్షన్ పడుతున్న ప్రయాణీకులే కనిపించే వాళ్ళు. కానీ మోదీ పాలనలో రైల్వే స్టేషన్ ల రూపురేఖలు మారుతున్నాయి. మొన్నా మధ్య చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి పోతే షాక్ అయ్యా. అద్భుతంగా నిర్మించారు. ఎయిర్ పోర్ట్‌లా కన్పిస్తోంది. "అమృత్ భారత్" పథకం కింద రాష్ట్రంలోని 40 రైల్వే రైల్వే స్టేషన్లను దాదాపు రూ. 2,751 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితే ఆ దేశంలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ రంగాలకు ఏటా లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం గత 11 ఏళ్లలో లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అలాగే గత 11 ఏళ్లలో తెలంగాణలో రైల్వే అభివృద్ధి కోసం 30 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినాము. ఇవన్నీ చేయడంవల్లే 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరిందంటే అందుకు కారణం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్థ నాయకత్వంవల్లే రైల్వే శాఖ లాభాల బాటలో నడుస్తుంది. అతి త్వరలో రూ.3.5 కోట్ల వ్యయంతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేస్తానని ప్రజలకు బండి సంజయ్ శుభవార్తను అందించారు. మంచిర్యాల స్టేషన్‌కు అమృత్ భారత్ పథకం కింద రూ.26 కోట్లు ఖర్చు చేస్తున్నామని, అతి త్వరలో మంచిర్యాలను ఎయిర్ పోర్టులో మారుస్తామని, మంచిర్యాలతో తనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి కేంద్ర, రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి కోసం మంత్రి వివేక్‌ను కోరుతున్నానని, దయచేసి కేంద్రాన్ని తిట్టడం ఆపాలని కాంగ్రెస్ మంత్రులకు చెప్పాలని.. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లకు ధన్యవాదాలు చెప్పాలని ఈ సందర్భంగా బండి సంజయ్ చెప్పుకొచ్చారు.ం

## నాలాపై ఉన్న 145 ఇళ్లు..
## అడ్డుగా ఉన్న ఇళ్లు తొలగిస్తాం..!

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై
## సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు

మొదటి పేజి తరువాయి

మధ్యంతరంగా స్టే విధించింది. పలు రాష్ట్రాల నుంచి దాఖలైన పిటిషన్లలో, సవరణలు మౌలిక హక్కులకు విరుద్ధమని, ప్రజాస్వామ్యానికి భంగం కలిగిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.

వివాదాస్పద సెక్షన్లపై..

సుప్రీంకోర్టు వక్ఫ్ సవరణ చట్టం 2025లోని కొన్ని నిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. చట్టం మొత్తం చెల్లుబాటు అవుతుందని, కానీ కొన్ని వివాదాస్పద సెక్షన్లపై స్టే విధించినట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.

నిలిపివేయబడిన నిబంధనలు:

సెక్షన్ 3: ఆస్తిని వక్ఫ్‌కు దానం చేయాలంటే కనీసం 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి ఉండాలన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, దీన్ని అమలు చేయడానికి సరైన నియమాలు లేకపోతే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. సెక్షన్ 2 : నియమిత అధికారి నివేదిక ఇచ్చే వరకు ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, ఆస్తి హక్కులపై కార్యనిర్వాహక అధికారి తీర్పు ఇవ్వలేరు. సెక్షన్ (3): రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే అధికారం కలెక్టర్‌కు ఇవ్వడం అధికార విభజనకు వ్యతిరేకం. అధికారుల తుది నివేదిక వచ్చే వరకు ఆస్తి హక్కులు ప్రభావితం కావు.

ఇతర ముఖ్య నిబంధనలు:

వక్ఫ్ బోర్డులో నలుగురి కంటే ఎక్కువ మంది ముస్లిం కాని సభ్యులు ఉండకూడదు. రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు. వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీసియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి. వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ముస్లిం కాని వ్యక్తిని %జజుూ%గా నియమించే సవరణను మాత్రం నిలిపివేయలేదు. తుది తీర్పు వచ్చే వరకు వక్ఫ్ ఆస్తుల హక్కులు, స్వాధీనం ప్రభావితం కావు.

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు:

1923 నుంచి వక్ఫ్ చట్టాల చరిత్రను పరిశీలించామని, మొత్తం చట్టాన్ని నిలిపివేయడానికి తగిన ఆధారాలు లేవని సీజేఐ బిఆర్ గవాయ్ తెలిపారు. చట్టం రాజ్యాంగబద్ధమనే అనుమానాన్ని ఎల్లప్పుడూ ముందు ఉంచుతామని, అత్యంత అరుదైన సందర్భాల్లోనే అమలును నిలిపివేస్తామని వెల్లడించారు. మొత్తానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 మొత్తం చెల్లుబాటు అవుతుంది. కానీ సెక్షన్ 3(%తీ), 2(ఎ), 3జ% వంటి వివాదాస్పద నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నియమాలు రూపొందించే వరకు అమలులో ఉండవు.

## రాష్ట్రంలో వీధిదీపాల నిర్వహణకు కొత్త దిశ..

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన
## ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం: మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఆ హామీని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా నియామక ప్రక్రియను ముగించినట్లు పేర్కొన్నారు. తుది జాబితా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ www.apdsc.apcfss.in లో అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులను కోరారు. ఈసారి అవకాశం దక్కించుకోలేని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుంది.

పట్టుదలతో సాధన కొనసాగించండి, అవకాశం తప్పకుండా వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మాట నిలబెట్టుకుంటూ ఇంత త్వరగా నియామక ప్రక్రియ పూర్తి చేయడంపై నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తోంది.

# కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కలిసిన జర్నలిస్టులు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పాలనాదికారి కార్యాలయంలో సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ తరఫున కలెక్టర్ ను కలిసి ఆయనను శాలువాతో సన్మానించి పూల బొకేని అందించి ఆయనతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పించే రాయితీలను వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను హెల్త్ కార్డులను ఇళ్ల స్థలాల పట్టాలను ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలని అలాగే ప్రతి మండలంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని వినతిపత్రాన్ని అందించారు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి సంపత్ కుమార్ ను కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టి. డబ్లూ జే.ఎఫ్.జిల్లా అధ్యక్షులు వడ్నాల వెంకన్న కార్యదర్శి వంగరి ప్రవీణ్ కోశాధికారి అన్నబోయిన రాజు ఉపాధ్యక్షులు మోహన్ ఫయాజ్ అర్షద్ ఆలీ జాయింట్ సెక్రటరీలు తాజ్ ఖాన్ కదారి శ్రీనివాస్ ఇంద్రసేన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు మెహ్రాజ్ హుస్సేన్ యు నగేష్ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్ జిల్లా లోని పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించిన లయన్స్ క్లబ్

**నలంద గ్రామర్ హై స్కూల్ ఉపాధ్యాయుల సేవలు ఉత్తమం.**

**లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ లయన్ కోట్ల రాంమోహన్.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నలంద గ్రామర్ హై స్కూల్ ఉపాధ్యాయుల సేవలు ఉత్తమం అని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ లయన్ కోట్ల రాంమోహన్ ఉన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నలంద గ్రామర్ హై స్కూల్ ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూరు వద్ద గల నలంద గ్రామర్ హై స్కూల్ లో పనిచేసే ప్రధాన ఉపాధ్యాయురాలు బెల్లి పద్మలత, పాతూరి సురేందర్, బండారి శశిరేఖ, పుల్లగూరం మౌనిక లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో వీరిని ఎన్నిక చేయగా సోమవారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ లయన్ కోట్ల రాంమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులకు అవార్డులు అందించారు. అనంతరం నలంద గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో లయన్ కోట్ల రాంమోహన్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధరణి, కృష్ణవేణి తో పాటు ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విస్తృత ఏర్పాట్లు

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 23 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచిస్తూ పరిష్కరిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ఫిర్యాదులకు సంబందించిన 23 ఫిర్యాదులను సిపి స్వీకరించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియచేసి పరిష్కారించడం జరుగుతుందని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంచుకోవాలని కోరారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవపూర్ మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన నర్ర బాల్ రాజు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి సోమవారం గ్రామ యువకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారి,ఉప పెద్ద మనిషి రామచంద్రం,గ్రామ యువకులు ఎల్లేష్,కనకయ్య,బాల్ రాజు, వెంకటేష్, బాలయ్య, రాజు, నర్సింలు, కరుణాకర్, కృష్ణ, నర్సింలు, గణేష్, మల్లేష్, కర్ణకర్, గణేష్, కనకయ్య, సుధాకర్, లక్ష్మణ్, పాండు, నర్సింలు, రామచంద్రం, శ్రీను, ఉప్పలయ్య, పరశురాములు,కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల కార్మికుల సమ్మెకు ఏఐటీయుసి మద్దతు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ లో పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే పర్మనెంట్ చేయాలని,అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ సోమవారం 4వ రోజున జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటిజెంట్ పార్ట్ టైం వర్గాలు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని వీరంతా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబ పోషణ కష్టమైనప్పటికీ పస్తులు ఉంటూ పని చేస్తున్నారని అన్నారు వీరందరికీ జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 212 జీవోను సవరించి రెండు వేల పద్నాలుగు నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని మిగతా వారందరికీ టైం స్కేల్ ఇవ్వాలని ఔట్సోర్సింగ్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు పెండింగ్లో ఉన్న ఏడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని అన్నారు పూర్తి కాలం పని చేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫామ్ మరియు ఐడి కార్డు ఇవ్వాలని 12 నెలలకు వేతనాలు ఎలాంటి శరతులు లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని మట్టి ఖర్చులకు లక్ష రూపాయలు చెల్లించాలని అన్నారు వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 115 ఫిర్యాదులు









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు సామాజిక బాధ్యతలు తూ.చ తప్పకుండా పాటించాలి

**శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి**

**పోలీస్ కమిషనర్ వెల్లడి**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలు సామాజిక బాధ్యతలు పాటించాలని నగరంలో ముఖ్యంగా ప్రతి ఒక్కరు తమవంతుగా శాంతిభద్రతల పరిరక్షణకు తమవంతు సహకరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. నగరంలో ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, రోడ్లపై పార్కింగ్ చేయవద్దని రోడ్డు ప్రమాదాలను నివారించాలని సిపి సూచించారు. అలాగే ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారస్తులు ముఖ్యంగా రోడ్లకు ఇరువైపులా ఖాళీ స్థలాలను కబ్జాలు చేసి వాహనాలకు ఆటంకం కలిగించవద్దని సిపి తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదని, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని తెలిపారు. శబ్ద కాలుష్యం నియంత్రణకోసం ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధించడం జరిగిందని, అవసరమైన వారు పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. ఊరేగింపులు, సభల నిర్వహణ ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలని సిపి తెలిపారు. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని, 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని, అలాగే సార్వజనిక ప్రదేశాల్లోగాని, మాల్స్, సినిమా థియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలని తెలిపారు. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలని తెలిపారు. డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు విధించడం జరిగిందని, డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుండిఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. "ఎ" సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం నిజామాబాద్ జిల్లాలో "ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదని సిపితెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నగర ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నందున అలాంటి వారిపై చర్యలు చేపట్టడం జరగుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగిందని. నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్.ఐ లకు అధికారిక ఉత్తర్వులను జారీచేయడం జరిగిందని సిపి తెలిపారు.

# వెల్లు విరిసిన మానవత్వం

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రుడికి 1,75,000/- ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తమ తోటి మిత్రుడు సురిగి యాదయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తము దాతృత్వంతో 1,75,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ హై స్కూల్ 1999- 2000 సంవత్సరం పదవ తరగతి అందించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన సురిగి యాదయ్య తండ్రి నరసింహ్మ అనే వ్యక్తి మేడిపల్లి జడ్పీ హై స్కూల్ 1999- 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థి అయితే తాను హైదరాబాద్ నగరము హస్తినపురమలో నివాసముంటున్నాడు అతనికి భార్య స్వాతి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. తాను ఫంక్షన్స్ కి డెకరేషన్ సెట్టింగ్స్ స్టేజెస్ వేస్తుంటాడు. గత నెల ఆగష్టు 17 వ తేదీన, గడ్డ మల్లయ్యగూడ గ్రామానికి చెందిన తన మిత్రుడు ఇంటికి బోనాల పండుగ సందర్భంగా వెళ్లి, సాయంత్రము తిరిగి తన స్కూటీ పైన హైదరాబాద్ వెళ్తుండగా గున్ గల్ ఆగపల్లి మధ్యలో కారు ఢీకొనడంతో తలకి బలమైన గాయాలు తగిలి తలకు సర్జరీ చేసి దాదాపు పది పదిహేను రోజులు కామినేని హాస్పిటల్ ఐసీయూ లోనే వైద్యాన్ని అందించారు. ప్రస్తుతము చైతన్యపురిలోని క్రిస్టల్ న్యూరో రెహబిటేషన్ లో బ్రెయిన్ కి సంబంధించిన చికిత్సని అందిస్తున్నారు. ఈ విషయము తెలుసుకున్న మేడిపల్లి హై స్కూల్ తోటి మిత్రులు మేడిపల్లి, మల్కీజ్ గూడ, నానక్ నగర్, తక్కళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన మిత్రులు స్నేహమంటే బాగున్నప్పుడే కలిసి మెలిసి ఉండడము కాదు, ఆపదలో తమ మిత్ర బృధములో ఎవరికైనా ఆపదలో ఉన్నప్పుడు కూడా మేము ఉన్నామని మా చేయూతనందిస్తామని సంకల్పించి తమ స్తోమతకు తగ్గట్టుగా డబ్బులు పోగు చేయగా మొత్తము 1,75,000/- (ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయలు) జమ చేసి నిన్న రాత్రి చైతన్యపురిలో గల హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న కొంతమిత్రులు వెళ్లి తమ మిత్రుడు యాదయ్య ను చూసి, అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి...యాదయ్య భార్య అయినా స్వాతి వారి బంధువులకు 1,75,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికీ ధైర్యాన్ని చెప్పి తమ మిత్రుడు యాదయ్య భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షను తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వరికుప్పల సుధాకర్, కలకొండ అంజయ్య, వేణుగోపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బోజయ్య, కొండల్ రెడ్డి, రాజు, ప్రభాకర్, కిరణ్ కుమార్, యాదగిరి గౌడ్, ముత్యాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బానోత్ తుక్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపిన ఆపద్బాంధవుడు.!

**తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా.!!**



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని టిక్యా దేవమ్మ గూడెం తండా తాజా మాజీ సర్పంచ్ బానోత్ తుక్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయమును తండావాసులు, శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే గిరిజన తండా అయినా టిక్య దేవమ్మ గూడెం తండా గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అని తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబానికి మనోధర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూడ చైర్మన్ కేశ వేణు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజమాతుల్లా, ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి నరేష్ జాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ కలిసి సన్మానించారు.

# విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యం




ప్రభుత్వపాఠశాలలోని విద్యార్థులకు టీ షర్టు అందజేత






**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు టీ షర్టులను అందించడానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావుప్రతిఒక్కవిద్యార్థిఆత్మవిశ్వాసం తో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలనిజయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావ ్రఅన్నారు. విద్యాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వంలో అధిక ప్రాధాన్యతనిస్తుందని గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య వారి మొదటి నెల వేతనం నుండి వంద మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులు సమానత్వంతో విద్యను అభ్యసించేలా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతం గామారేందుకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాలను సమర్థంగా అమలుచేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుందన్నారు.విద్య ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.తొమ్మిదవ తరగతి విద్యార్థి మోరె జగదీశ్వర్ భరతనాట్యం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, అతన్నిఎమ్మెల్యేఅభినందించారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొంది మన జిల్లాకుమంచిపేరుతీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని తక్షణమే అధికారులు స్వాధీనం చేసుకోవాలి

## తహసీల్దార్ కు వినతిపత్రం

## అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం తహసీల్దార్ కుచెల్పూర్ శివారులోని రామ సముద్రం చెరువు ప్రభుత్వ క్రీడా ప్రాంగణానికి ఆనుకొని ఉన్న చేల్పూర్, పెద్దాపూర్ ప్రధాన రహదారికి ఉన్న సుమారు ఒక ఎకరం భూమిని చేల్పూర్ లో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకుడు,ఒక దళిత కుటుంబానికి చెందిన వ్యక్తిని ముందు వేసుకొని తన పేరు మీదనే ఉన్నదని సృష్టించి ప్లాట్లు చేసి అమ్మడం జరుగుతుంది.ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం కూడా జరుగుతున్నవి, ఇట్టి విషయమై కొంతమంది దళిత కుటుంబాలు 21-04- 2025 రోజు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, పంచాయతీ కార్యదర్శి కూడా వినతి పత్రాలు ఇచ్చి అట్టి భూమిని పేదలకు పంచాలని కోరడం జరిగింది.తద్వారా రెవెన్యూ అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారణ చేసి అక్రమ కట్టడాలను జెసిబి తో కూల్చే సమయంలో రెవెన్యూ అధికారులకు అధికార పార్టీ నాయకుల నుండి ఫోన్ రావడం ద్వారా తిరిగి వెనక్కి వెళ్లడం జరిగింది.మళ్లీ అక్కడ కొత్త కట్టడాలను నిర్మిస్తూ ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్న కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం జరుగుతుంది. సుమారు రెండు మూడు కోట్ల విలువ చేసే అట్టి ప్రభుత్వ భూమిని అధికారులు తక్షణమే తమ అధీనం తీసుకొని వాటిని పేద ప్రజలకు లేదా ప్రజా అవసరాలకు వినియోగించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కి బి ఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది.. అనంతరం తహసిల్దార్ మూడు నాలుగు రోజులలో ఈ సమస్యను పరిష్కరిస్తామని మా దృష్టి కూడా రావడం జరిగిందని తెలియజేశారు.అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోనై ఈ ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నవారికికట్టజెప్పడానికి చూస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గణపురం మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్, దాసరి రవీందర్, పిన్నింటి శ్రీనివాసరావు, పల్లె బోయిన సదయ్య,గాజర్ల చింటూ గౌడ్,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ఓపెన్ ఆసియన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో భారత్ చారిత్రాత్మక విజయం











**అక్షర విజేత, నిజామాబాద్ ప్రభాతవార్త :** మొదటి ఓపెన్ ఆసియన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ ఘనంగా జీ.హెచ్.ఎం.సీ బాలయోగి ఇండోర్ స్టేడియం, హైదరాబాద్ లో ఈనెల 12 నుండి 14 వరకు జరిగిన పోటీలో నిజామాబాద్, తెలంగాణ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సత్తా చాటింది. అకాడమీ విద్యార్థులు అసాధారణ ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణ ప్రదర్శించి ఈ విభాగాల్లో ఆకట్టుకున్నారు. క్యోరోగి (ఫైటింగ్), పూంసే (స్పీడ్ కిక్). స్పీడ్ పంచ్‌లు, మెరిసిన పతకాల వర్షం 23 బంగారు పతకాలు, 11 వెండి పతకాలు, 9 కాంస్య పతకాలు మొత్తంగా 43 పతకాలు సాధించి, భారత యువతకు కొత్త గౌరవాన్ని ఉత్సాహాన్ని తెచ్చారు. పోటీలో ముఖ్యంగా ఆసియాలోని అగ్రశ్రేణి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. ఈ అద్భుత విజయంలో తమవంతు సహకారాలు అందించిన డా. అబ్దుల్లా ఫరూకీ, బ్లాక్ బెల్ట్ 6వ డాన్, ఇంటర్నేషనల్ కోచ్, రెఫరీ, భారత్ గౌరవ రత్నసన్మాన్ అవార్డీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇంజనీర్లు విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

## సిపి సాయి చైతన్య







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇంజనీర్స్ డే ను పురస్కరించుకుని నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం , ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ను ఘనంగా ర్వహించారు. సోమవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి సిపి సాయి చైతన్య పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ చాలా మంది ఇంజనీర్లు ఈ దేశంలో తమవంతు బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. అయితే మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఎందుకు ప్రత్యేకంగా జన్మదినం జరుపుకుని గుర్తు చేసుకోవడం జరుగుతోందని అన్నారు. ఆయన ఇంజరీంగ్ లో దేశానికిచేసిన సేవలు ఆ విభాగంలో వినూతన సేవలు మన రాష్ట్రానికి దేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారత రత్న బిరుదుతో ఘనంగా సత్కరించిందన్నారు. దేశంలో వారి జన్మదినాన్ని ఘనంగాజరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకుని మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మద్యం, డ్రగ్స్ కు అలవాటుపడవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఇంజనీర్స్ అంటే దేశానికి భావి నిర్మాతలని యువత భవిష్యత్ నిర్మాణంలో పాల్పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడుగా పి.భారతి ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, సహ అధ్యక్షుడు కెవెల్వి రమణ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, మోహన్ కుమార్, బాల చందర్, బాబా శ్రీనివాస్, వై.గణేష్, కళాశాల అధ్యాపకులు నాగరాజ్, నరేశ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నెలల తరబడి జీతం రాకపోతే కుటుంబం గడిచేది ఎలా.?

## అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్నాను.

## స్వీపర్ మహిళ మైలారం అచ్చమ్మ ఆవేదన.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అధికారుల నిర్లక్ష్యం వల్ల గత 14 నెలలుగా జీతం రావడంలేదని అప్పులు చేసి కుటుంబాన్ని నడిపిస్తున్నానని స్వీపర్ మహిళ మైలారం అచ్చమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న మైలారం అచ్చమ్మ తనకు గత 14 నెలలుగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయ అధికారులు జీతం ఇవ్వడం లేదని, వెంటనే తనకు జీతం వచ్చేలా చూడాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యురాలు మైలారం అచ్చమ్మ మాట్లాడుతూ..... తాను గత ఆరు సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తూ కార్యాలయం శుభ్రపరచడం, కప్పులు కడగడం, మరుగుదొడ్లు కడగడం అన్ని పనులు తాను ఒక్క వ్యక్తియే చేసేదానిని ఆమె అన్నారు. తాను ఇంత చాకిరి చేసిన కొత్తగా వచ్చిన అధికారి నీకు ఇంత జీతం అవసరం లేదని, ఇంకా తక్కువ జీతానికి చేయాలని చెప్పడం అప్పటినుండి ఇప్పటివరకు 14 నెలలుగా ఒక్క రూపాయి కూడా జీతం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించింది. తన ఆరోగ్య రీత్యా అనేక సమస్యలు ఉన్నాయని ఆర్థికంగా తన కుటుంబం దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటుందని, చాలీచాలని జీతంతో పనిచేస్తుంటే సంవత్సరానికి పైగా తన జీతం నిలుపుదల చేస్తే తన కనీస అవసరాలు తీర్చుకోలేక, అప్పులు చేస్తు నానా ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే తనకు జీతం వచ్చేలా అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపింది. స్పందించిన ఆర్డీఓ అనంతరెడ్డి వారంలోగా సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బిజెపి నాయకులు ఆడెపు రాఘవేందర్, జెనిగే శ్రీనివాస్, మైలారం శివకుమార్, ఆకుల సంతోష్ కె.శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపల్లి నరసయ్య బర్దిపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే పైడిపల్లి నరసయ్యను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ కార్యకర్తలు పైడి నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై బిజెపి టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా కలిసి చెప్పాలని సూచించారు. తరుణ్ కుమార్, యశ్వంత్, సంజీవ్ గౌడ్, అనంత్, సాయికుమార్, అభిలాష్, మహమ్మద్ అయాన్,మహమ్మద్ అఫ్రీన్ లు కాంగ్రెస్ పార్టీ చేరారు. కార్యక్రమంలో డిచ్పల్లి మండల యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, మాజీ సర్పంచ్ ఈగ నారాయణ రెడ్డి, మాజీ ఎం పిటిసీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భక్త వత్సలం కుటుంబాన్ని పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భక్తవత్సలం నాయుడు సోదరుడు తెలంగాణ ఉద్యమకారులు గడ్డం లీలా వినోద్ కొన్ని రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సోమవారం నిజామాబాద్ రూరల్ భూపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భక్తవత్సలం, లీలా వినోద్ కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. గడ్డం లీలా వినోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి దశ, మల్లి దశలలో గడ్డం లీలా వినోద్ చురుగ్గా పాల్గొన్నారు. తాను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు నాతో పాటు పని చేశారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట ఎఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గు భోజన, బాగా రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఈస్ట్ మారేడ్పల్లి అంబేద్కర్ నగర్ బస్తీ వాసులను పరామర్శించిన కార్పొరేటర్ కొంటాం దీపిక





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** నిన్న రాత్రి కురిసిన భారీ వర్షంతో ఈస్ట్ మారేడ్పల్లి అంబేద్కర్ నగర్ బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో బస్తివాసులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో 150వ వార్డు కార్పొరేటర్ కొంటాం దీపిక సోమవారం బస్తివాసులను స్వయంగా పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ జరుగుతున్న వర్షపు నీటి పైప్‌లైన్ పనులను పరిశీలించి, కాంట్రాక్టర్ మరియు జిహెచ్ఎంసి అధికారులను పనులు వేగవంతం చేయాలని సూచనలు చేశారు. అంబేద్కర్ నగర్ బస్తీ దౌఖానాలో నీళ్లు చేరడంతో మందులన్నీ తడిసిపోయిన ఘటనను గమనించిన ఆమె, కొంతమంది ఇళ్లలో ఫ్రిజ్‌లు పాడవ్వడం, బియ్యం నానిపోవడం వంటి సమస్యలను స్వయంగా చూశారు. ఇది ఎవరి నిర్లక్ష్యం కాదని, భారీ వర్షం కారణంగా తలెత్తిన ఇబ్బందని బస్తివాసులకు వివరించారు. పనులు జరుగుతున్న సమయంలో ప్రజలు సహకారం అందిస్తే, వేగంగా పూర్తి చేయడం సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జిత్తు, బస్తీ నాయకులు చిన్న వీరయ్య, సాంబయ్య, బాలు యాదవ్, శేఖర్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారులు

## సమస్యలు చెప్పుకోవడానికి శతమాతమవుతున్న వినియోగదారులు.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు. గతంలో ఎఫ్ఎస్ఓ అధికారిగా ఉన్న ఉదయ్ కిరణ్ బదిలీపై మరోచోటికి వెళ్లగా ఇప్పటివరకు మరొక అధికారి అందుబాటులో లేరని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో నిత్యం ఏదో ఒకచోట ఆహారంలో కల్తీ జరిగిందని ఫిర్యాదులు వస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోశలో బొద్దింక, బిర్యానీలో బల్లి, కూల్ డ్రింక్ లో ఈగ, గోధుమ పిండిలో పురుగులు ఇలా ఎన్నో ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు మాత్రం కనిపించడం లేదని ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ఎనలేని కృషి


జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం.




**అక్షర విజేత ఖమ్మం :** మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మహిళలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు.మహిళల్ని రాజకీయంగా చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ నాయకత్వం 1952 లోనే కాంగ్రెస్ పార్టీకి మహిళా సెల్ ను ఏర్పాటు చేసిందని అన్నారు.1983 లో ముంబయి ఏఐసీసీ సమావేశంలో దీనికి పూర్తిస్థాయి స్వతంత్ర సమస్త హెూగా ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అదే నేడు మహిళా కాంగ్రెస్ సంఘంగా ఏర్పాటు జరిగిందని తెలియజేశారు. ద్వారా మహిళలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్న మహిళల పేరు మీదనే అమలు చేయడం మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవ మర్యాదలు ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు. మహిళా సెల్ గా ఏర్పడిన మహిళా కాంగ్రెస్ 1984 లో ముంబై లో బెంగుళూరు లో జరిగిన జాతీయ మహాసభలో ఒక ఫ్రాంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా,మండల స్థాయిలో విస్తరించిందని తెలిపారు. అందుకే సెప్టెంబర్ 15న మహిళ కాంగ్రెస్ ఫౌండేషన్ డే గా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరంతో మహిళా కాంగ్రెస్ ఏర్పడి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దేవత్ దివ్య, రమా,దామా స్వరూప, బిక్కసాని స్వరూప, ఏలూరి రజని,ఊరుకొండ చంద్రిక,బలుసు లక్ష్మీ, నీలవేణి,భవానీ,నసీమా, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల భయంతో ఇంటి పైకప్పు ఎక్కిన ఎద్దు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆదిలాబాద్ జిల్లాలో ఓ విచిత్ర సంఘటన చోటుచేసుకుంది వీధి కుక్కల దాడి నుంచి ప్రాణాలు కాపాడుకోవాలని ఓ ఎద్దు ఏకంగా ఓ ఇంటి పైకప్పుపైకి ఎగబాకింది మనుషులు మాత్రమే కాదు జంతువులు కూడా ప్రాణాల కోసం ఎంతటి సాహసానికైనా వెనకాడవని ఇది మరోసారి రుజువైంది భోరజ్ మండలం నిరాల గ్రామానికి చెందిన రైతు షేక్ గఫూర్ తన ఎద్దును ఇంటి బయట కట్టాడు ఆ సమయంలో కొన్ని వీధి కుక్కలు గుంపుగా చేరి దాడి చేసేందుకు ప్రయత్నించాయి దీంతో భయంతో ఆ ఎద్దు కట్టును తెంచుకుని పరుగులు పెట్టింది పక్కనే ఉన్న రాళ్ల కుప్పపైకి ఎగబాకి అక్కడి నుంచి నేరుగా ఓ ఇంటి పైకప్పుపైకి చేరి ఊపిరిపీల్చుకుంది ఇంటి పైకప్పుపై ఎద్దును చూసిన గ్రామస్థులు ఒక్కసారిగా షాకికి గురయ్యారు చివరికి తాళ్ల సాయంతో గ్రామస్తులు శ్రమించి ఎద్దును కిందకు దించారు అయితే ఈ సంఘటనలో ఇంటి పైకప్పుకు స్వల్ప నష్టం వాటిల్లిందిఈ అద్భుత దృశ్యాన్ని చూసిన స్థానికులు వెంటనే తమ మొబైళ్లలో వీడియోలు ఫోటోలు తీశారు అవి క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్లను ఆశ్చర్యపరుస్తున్నాయి

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

టోకెన్లు తీసుకునేందుకూ పడిగాపులు



**అక్షర విజేత గజ్వేల్:** జగదేవపూర్ మండల కేంద్రంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ సోమవారం జాతీయ రహదారి పై ధర్నాకు దిగారు. ఈ క్రమంలో రైతులు వేకువజామునే సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకోగా యూరియా బస్తాలు, టోకెన్లు ఇవ్వకపోవడం తో వివిధ గ్రామాలకు చెందిన రైతులుమూకుమ్మడిగా కలిసి వెళ్ళి గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. రైతులకు బాసటగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా లో పాల్గొన్నారు. సీఎం డౌన్ డౌన్ అంటూ రైతులు ఆందోళన చేశారు.

# టీ న్యూస్ ప్రతినిధి సాంబ శివరావు కుటుంబ సభ్యుల పరామర్శ

కక్ష సాధింపులో భాగంగా బనాయించిన కేసును ఖండించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.




**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ సాంబశివరావు పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు ఖండించారు. ఖమ్మం జిల్లాలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. యూరియా అందించలేని సర్కారు రైతులు, రైతు సంఘాల నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తూ నిర్బంధాలు ప్రయోగించడంపై వారు తీవ్ర వారు వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రశ్నించే వారిని కేసులు నిర్బంధాల పేరుతో భయపెట్టాలనుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. టీ న్యూస్ రిపోర్టర్ సాంబశివరావు పై పెట్టిన కేసును తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ బిచ్చల తిరుమలరావు, రూరల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటకి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, ఉద్యమకారులు గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, లింగన్న బోయిన సతీష్, ఉమా శంకర్, ముత్యాల వెంకట అప్పారావు, సద్దాం షేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్క నాటండి - ప్రేమతో పెంచండి కలెక్టర్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం ఏక్ పెడ్ మాకే నామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్లో భాగంగా 690 ప్రభుత్వ పాఠశాలలు 2 తెలంగాణ మోడల్ స్కూల్స్, 15 కేజీబీవీలు 341 ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు ఇతర విద్యాసంస్థల్లో 20,327 మొక్కలు నాటారు ఆసిఫాబాద్ మోడల్ స్కూల్లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే అదనపు కలెక్టర్ దీపక్ తివారి అమ్మ పేరుతో మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచారు విద్యార్థులు మొక్కలకు నీరు పోసి వాటిని చెట్లుగా పెంచి పర్యావరణ రక్షణకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు

# గణేష్ యాదవ్ జయంతి సందర్భంగా రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తల్లిదండ్రుల కంటే గొప్ప వారు ఎవరూ లేరని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. బోయినపల్లి భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్లో గణేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో కుమారులు మన్నే శివకుమార్ యాదవ్, మన్నే ఉదయ్ కుమార్ యాదవ్ లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో గణేష్ యాదవ్ కీలక పాత్ర పోషించారని, తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో తన గెలుపుకు కారణమైన వ్యక్తి అని గుర్తుచేశారు. నేటి తరుణంలో తల్లిదండ్రులను మరచిపోతున్న పరిస్థితుల్లో, గణేష్ యాదవ్ పేరు నిలబెట్టేలా ఆయన పిల్లలు ప్రతి సంవత్సరం జయంతి వేడుకలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, రాజకీయాల్లో తనకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన ఘనత బావ గణేష్ యాదవ్దేనని తెలిపారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, మనుమడి రూపంలో బావ తిరిగి కుటుంబంలోకి వచ్చారని సంతోషం కలుగుతోందని నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభిమానులు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అభిమానులు, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జగన్మోహన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, కర్రీ జంగయ్య, మొక్కల నర్సింగరావు, హరినాథ్ గౌడ్, బుర్రి యాదగిరి, రాజు గౌడ్, మోహన్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన






టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన

భారీగా హాజరైన విలేకరులు

మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు

**అక్షర విజేత ఖమ్మం:-** జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హెూరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు..**

**టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో...**

టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

**నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన...**

తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావు తో పాటు ఆ ఛానల్ కెమెరామెన్ మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, చానళ్ల కు చెందిన జర్నలిస్టులు, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యూజే టీజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కె హరీష్ మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్,రాజ్ న్యూస్ ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్ టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, వీడియో జర్నలిస్ట్ నాయకులు పృథ్వీ, రంగ నాగేశ్వరరావు గణేష్ సుధాకర్ సతీష్ వినయ్ సంతోష్ కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు వెంకటకృష్ణ అంతోటి శ్రీనివాస్ శ్రీనివాసరెడ్డి నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్ మహేందర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్ మీడియా ప్రతినిధులు శ్రీధర్ నారాయణ సత్యనారాయణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో పోరాడాలి

17న ఖమ్మం లో జరుగు సభను జయప్రదం చేయండి.

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.



**అక్షర విజేత వైరా:-** ఆనాడు తెలంగాణ ప్రాంతంలో నిజాం సర్కార్ నియంతృత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కొరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో చారిత్రకమైన పోరాటం జరిగిందని, ఆ పోరాట స్ఫూర్తితో నేడు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజలను విభజిస్తూ పరిపాలిస్తున్న పాలకులపై పోరాడాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు, సోమవారం సిపిఎం వైరా మండల కమిటీ ,శాఖ కార్యదర్శుల సమావేశం. వైరా బోడపూడి భవన్ లో పార్టీ మండల నాయకులు బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది, సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి హిందూ ముస్లింల మధ్య జరిగినట్లుగా పోరాటంగా చిత్రీకరిస్తుందని, విభజించు పాలించు సిద్ధాంతం అమలు చేస్తూ ప్రజలను విభజించి చీల్చి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర చేస్తుందని విమర్శించారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభ ఈనెల 17న సాయంత్రం 5గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో భారీ సభ జరుగుతుందని పార్టీ శ్రేణులు, వామపక్ష, ప్రజాస్వామ్యక వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎం ఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు, రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, వెంటనే అధికారులు ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు, గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు, సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, మేడా షరాబంది, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, వేంపటి రాజా,కారుమంచి జయరాజు,నర్వనేని చిన్న సత్యనారాయణ,షేక్ ఖాసిం, రామాల పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి






కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అంగన్వాడి కేంద్రాలకు నూతనంగా మంజూరైన భవన నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె చెల్లించే అవసరం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థల సేకరణ కోసం మండల తహసిల్దర్లను సంప్రదించి త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలు, సదుపాయాల కల్పన, మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, సకాలంలో పూర్తయ్యేలా, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ అభియాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీడబ్ల్యూఓ రసూల్ బీ, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ









## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సన్నద్ధం అయి ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం జరిపారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) నుండి ఆదేశాల అందిన వెంటనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. బీహార్ రాష్ట్ర సాధారణ ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పూర్తయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణాలో సైతం ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేసేలా సన్నద్ధం కావాలన్నారు. 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను సరిపోల్చుకోవాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సూపర్వైజర్లు, బీ.ఎల్.ఓలకు శిక్షణలు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో ఘనముగా హిందీ దివస్










**అక్షరవిజేత,పాపన్నపేట :** కూచన్ పల్లి లో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుడిసెన్ శివరాజు హాజరై మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు.హిందీ దివస్ ను ప్రతి ఏటా 14 సెప్టెంబర్న దేశం లో ఘనంగా జరుపుకుంటుంద అన్నారు. ఈ రోజునే దేవనగిరి లిపి నుంచి తీసుకుని భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడం జరిగిందన్నారు. భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహ పుట్టిన రోజు కూడా సెప్టెంబర్ 14న కావడం విశేషం అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22 భాషల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగిందన్నారు. హిందీ భాషను ఈ రోజున గౌరవించుకోవడం జరుగుతుందని, దేశవ్యాప్తంగా పలు సంస్కృతులకు చెందిన పండగలను కూడా ఈ రోజు పాటిస్తారని తెలిపారు. హిందీ సాహిత్యాన్ని ఒక వేడుకలా నిర్వహించాలని,సెప్టెంబర్ 14 న రాజ్‌భాష కీర్తి పురస్కార్, రాజ్‌భాష గౌరవ్ పురస్కార్ అవార్డులను హిందీ భాష కోసం విశేష కృషిని చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. హిందీ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి మేడం మాట్లాడుతూ హిందీ భాషను అధికారిక భాషగా గుర్తించడంలో చాలామంది కవులు రచయితలు చేసిన కృషిని కొనియాడారు, వీరిలో బియోహార్ రాజేంద్ర సింహ, మైథిలి శరణ్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేత్ గోవింద్ దాస్‌లాంటి ప్రముఖులు ఉన్నారన్నారు. హిందీ అనేది ఇండో-యూరోపియన్ భాషా కుటుంబానికి చెందినదని, పర్షియన్ పదం హింద్ నుంచి హిందీ అనే పదం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. 11వ శతాబ్దంలో టర్కీ పాలకులు దేశంపై దండయాత్రకు వచ్చిన సమయంలో హిందీ అనే పదాన్ని వినియోగించారని, హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల విద్యార్థులు హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చేసిన నృత్యాలు పాటలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు కృష్ణవేణి, విమల, ఉపాధ్యాయ బృందం ఎల్ మల్లారెడ్డి, పంతంగి శ్రీనివాస్, ఎల్లం, రాజు, శశి కుమార్ , కొండల్ రెడ్డి, సందీప్ రెడ్డి, సంతోషి కుమారి, గంగమణి, సందీప్ కృష్ణ, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగ ఉండాలి






## ఎస్పీ కే నరసింహ

## షీ టీంఎస్సై నీలిమ

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఎస్పీ కే నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రసన్న కుమార్ , సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది నషా ముక్త్ భారత్ అభియాన్ , మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఇమాంపేట ఆదర్శ పాఠశాల, కళాశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సూర్యాపేట షి టీమ్ ఎస్సై నీలిమ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని అన్నారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు, ఆలాంటి యువత డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు కోల్పోతున్నారు అన్నారు, డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావము సోషల్ మీడియా ప్రభావము రోడ్డు ప్రమాదాలు ఇలా సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట రూరల్ 2 ఎస్సై వెంకట్ రాములు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పి. సైదులు, బి.రమేష్,రవి కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ అశోక్,మానవ అక్రమ రవాణా కార్యక్రమం హెచ్ సాగర్ , షీ టీం హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, షీ టీం మహిళ కానిస్టేబుల్ ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు..

# డగ్స్ గంజాయి మత్తు పదార్థాలను నిషేధించాలి.......

## కొత్తపల్లి రేణుక పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** రాష్ట్రంలో జిల్లాలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలను నిషేధించాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం (పవర్)ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీస్ సూపరిండెంట్ ప్రతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ పి ఓ డబ్ల్యు, పి డి ఎస్ యు, పిఓఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో రోజురోజుకు విచ్చలవిడిగా తయారవుతున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరారు డ్రగ్స్ గంజాయి మత్తుపార్థాలను యువత తీసుకోవడం వల్ల వారి బంగారు భవిష్యత్తు చీకటిపాలై తల్లిదండ్రులు మనోవేదనకు గురయ్యేలా చేస్తుందని అన్నారు యువతను సక్రమమైన దారిలో నడిపించవలసిన ప్రభుత్వాలు యువతను చెడగొట్టే పెడదారిలో నడిపిస్తూ మత్తు పదార్థాలను విచ్చలవిడిగా స్కూళ్లలో, కాలేజీల్లో, యూనివర్సిటీలో గ్రామాల్లో అమ్మడానికి మార్గాలను సూచించారు ఈ విష సంస్కృతి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ వికృత విధానం దాల్చింది దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టడి చేయలేక పోతుంది ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు డ్రగ్స్ ,గంజాయి మత్తు పదార్థాల తయారీ కంపెనీలను సంస్థలను సీజ్ చేసి వాటిని తయారు చేస్తున్న వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి వాటిని సేవిస్తున్న యువత విద్యార్థులకు మానసిక శిక్షణ కేంద్రాలలో నేర్పించి కౌన్సిలింగ్ ఇప్పించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, పి ఓ డబ్ల్యు సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు హైతరాజు పద్మ ,రాధా, మీనాక్షి హైమతి వెలగవారు పాల్గొన్నారు



# జర్నలిస్ట్ బాణాల రామకృష్ణ కుమార్తె చిత్రిక ను ఆశీర్వదించిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్

**అక్షరవిజేత, మధిర :** సీనియర్ జర్నలిస్ట్ జీ తెలుగు రిపోర్టర్ బాణాల రామకృష్ణ కుమార్తె చిత్రిక పుష్ప అలంకరణ వేడుకకు మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ హాజరై చిన్నారిని దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జీవి, అరుణ్ ఉపాధ్యక్షులు వంగూరి గోపి ,ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కోశాధికారి శ్రీధర్,సహాయ కార్యదర్శి వాసు , మహంకాళి వెంకట శ్రీనివాసరావు , చల్ల నరసింహారెడ్డి ,బాణాల శంకరాచారి, చారు గుండ్ల నరసింహమూర్తి, సభ్యులు వేల్పుల పవన్, దోర్నాల వేణు, కాశి బోయిన అయ్యప్ప, మోహన్ రావు, భాస్కర్ , బట్ట గోవిందరాజు, జయశీలుడు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య హద్దు మీరి మాట్లాడవద్దు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు





**అక్షర విజేత:రఘునాథపల్లి :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసనగా సభ కాంగ్రెస్ శ్రేణులు సోమవారం కుర్చపల్లిలో నిర్వహించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోటకూరి రమేష్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ... ఇప్పటికైనా రాజయ్య నీ తీరు మార్చుకొని కడియం శ్రీహరి మీద చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిది లేకుంటే అడుగడుగునా నీకు ఇబ్బంది కలిగిస్తామని హెచ్చరించాడు .ఇదే రోజు తాటికొండ రాజయ్య రైతన్న కోసం రాజన్న పాదయాత్ర నినాదంతో పాదయాత్ర నిర్వహించగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని కాంగ్రెస్ నిరసన సభను త్వరగా ముగించి అనంతరం రాజయ్య పాదయాత్రను అనుమతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చందర్ రెడ్డి , మాసంపల్లి లింగాజి, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొయ్యల లక్ష్మీ ప్రభాకర్,మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, కోళ్ల రవి గౌడ్, గొరిగే రవి, ఎండి బాష్మియా, గాదె మహేందర్ రెడ్డి, గొట్టం భాస్కర్ రెడ్డి, మినుముల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శిథిలమై కూలిపోయేందుకు సిద్ధమై

**అక్షర విజేత కృష్ణ :** కురుస్తున్న భారీ వర్షాలు, భారీ వాహనాల వల్ల కృష్ణ మండలం హిందూపూర్ గ్రామం నుంచి మాగనూరు వెళ్లే రహదారిపై ఉన్న కల్వర్టు ఒకవైపు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. కూలిన కల్వర్టు రోడ్డు వైపు రైతులు పంట పొలాలకు వెళ్లే దారి ఉంది. అంతేకాకుండా వానదారులు మాగనూరు మండలం వెళ్లాలంటే ఈ కల్వర్టుపై నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు గ్రామస్తులు కోరుతున్నారు.

# చెట్ల తిమ్మాయపల్లిలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు







**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం ఎంపీయుపిఎస్ చెట్ల తిమ్మాయిపల్లి పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు హిందీ ఉపాధ్యాయురాలు డాక్టర్ పాతూరి స్వప్నశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎంఈఓ లీలావతి పాల్గొన్నారు. స్వప్నశ్రీ హిందీ ఉపాధ్యాయురాలు చేత రూపొందించబడిన హిందీ టి ఎల్ ఎం అందర్నీ ఆకట్టుకున్నాయి. చార్మినార్, చంద్రాయన్, హిందీ వర్ణమాల, గుణింతాలు, పాఠాలకు సంబంధించిన మెటీరియల్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ హిందీ మన జాతీయ భాష అని హిందీ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఆటలతో విద్య అనే కాన్సెప్ట్ తో హిందీ ఉపాధ్యాయురాలు చేయించిన ఆరవ తరగతి హిందీ మొదటి పాఠం ఆమ్ లే లో ఆమ్ నృత్య అభినయం అందరినీ ఆకట్టుకుంది. ఎంఈఓ హిందీ ఉపాధ్యాయురాలని ప్రశంసించారు . విద్యార్థుల హిందీ స్పీచ్ లు చిత్రలేఖనం హిందీ పద్యాలు హిందీ పాఠంలో నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి హిందీ ఉపాధ్యాయురాలు నృత్యంతో పాటు పాఠాలను కూడా మాంటిసోరి వీధి ఆటలతో చదువు కాన్సెప్ట్ అందరినీ ఆకట్టుకుంది గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లీలావతి, కాంప్లెక్స్ హెచ్ఎం, మధుసూదన్ రావు, నాగరాజు శర్మ తపస్ బాధ్యులు భాస్కర్, రంగారెడ్డి, భద్రయ్య ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీహెచ్పీఎస్ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం

## వృద్ధులు వికలాంతులు వికలాంగులకు పెన్షన్ పెంచాలి డిమాండ్



**అక్షరవిజేత, మధిర :** స్థానిక మధిర ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ వీహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని దిబ్బంధం చేయడం జరిగినది.రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుకుంటే తాడోపేడో తెలుసుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అధికారం వచ్చిన వెంటనే ఉర్దులు వితంతువులు వికలాంగులు పించను 2000/4000లు మరియు 4000/6000 వరకు పింఛను పెంచుతామని హామీ ఇచ్చారు కానీ రెండు సంవత్సరాలు అవుతున్న గాని పింఛన్లు పెంచకపోవడం బాధాకరంగా ఉందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాశపు ఏనుక మాదిగ కనకపుడి శ్రీనివాస్ మాదిగ రాయబారపు దాసు మాదిగ కూరపాటి సురేష్ మాదిగ మేకల రాజా మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ మెసుపోగు ఇర్మియ మాదిగ పల్లె పొగుడు పల్లె పోగు స్వామి తేల్లూరి రాజరత్నం మాదిగ గుమ్మడి రామారావు ఎస్.కె రంజాన్ విహెచ్పిఎస్ నాయకులు ఎండి యూసుఫ్ దోర్నాల సుజాత ఏసుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామ శెట్టి నాగేశ్వరావు జిల్లా కార్యదర్శి చిలివేరులు సాంబశివరావు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొంచెం కృష్ణారావు జిల్లా కౌన్సిల్ నెంబర్ బాపట్ల రమేష్ టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్ మరస కట్ల స్వర్ణాకర్ బిజెపి నాయకులు జిల్లా నాయకులు పగిడిపల్లి కాశీ రావు సంఘీభావం తెలిపారు

## ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో ఊట్కూర్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**అక్షర విజేత నారాయణ పేట/ఊట్కూర్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఈరోజు ఉట్కూరు మండలంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఉట్కూర్ టౌన్ ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు కొండన్ బాలప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాంగులకు 4000/- రూపాయల నుండి 6000/ వేల రూపాయలకు పెన్షన్ పెంచాలని,అదేవిధంగా ఒంటరి మహిళలకు, వృద్ధులకు, వితంతువులకు గీత కార్మికులకు,మరియు బీడీ కార్మికులకు 2000/- వేల రూపాయల నుండి 4000/- రూపాయలకు పెన్షన్ పెంచాలని మరియు కొత్తగా ఎవరైతే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారో వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేస్తూ ఇప్పుడు ఉన్నటువంటి ఆరోగ్య శ్రీ పథకం మరియు చిన్న పిల్లల గుండె ఆపరేషన్, వికలాంగుల పెన్షన్ వంటి ఎన్నో పథకాలను కూడా గతంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగానే సాధించామని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా వారు అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగ బయలుదేరుతూ తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి బక్కి తిమ్మప్ప, ఉపాధ్యక్షులు శాసపోల సాయన్న, ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు కొక్కు శంకర్, కొక్కు నరసింహ, దుంప ఎల్లప్ప,మహేష్, దుంప భాస్కర్, బక్కి నర్సిములు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## బాల్య వివాహాలను అరికట్టేందుకు మేము సైతం



**అక్షర విజేత నారాయణ పేట/ఊట్కూరు :** బాల్య వివాహలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని, బాల్య వివాహాలు లేని భారతదేశంగా చూడడమే మనందరి లక్ష్యం కావాలని విజన్ సంస్థ డైరెక్టర్ వంగరీ కైలాస్ అన్నారు. సోమవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలోనీ అంబత్రాయ క్షేత్రంలో యాక్సెస్ టు జస్టిస్ వారి సౌజన్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆలయాల్లో ప్రాంగణంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయానా మాట్లాడుతూ.. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా బాల్య వివాహాల నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చీల్లో బాల్య వివాహ నిరోధక చట్టంపై, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు అని తెలిపారు. బాల్య వివాహాల అంతం కోసం గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్రతిజ్ఞ వారోత్సవాల్లో బాగంగా అవగాహన కల్పిస్తున్న విజన్ సంస్థ డైరెక్టర్ తెలిపారు. ఎవరైనా చట్టానికి విరుద్ధంగా బాల్యవివాహాలు జరిపిస్తే వారికీ లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల వరకు జైలు శిక్షవిధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రవికుమార్, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ అశోక్ రమేష్ శైలజ స్వప్న ఆలయాల మత పెద్దలు , భక్తులు పాల్గొన్నారు...

## సేవాలాల్ సేన దశాబ్దం లంబాడి గిరిజన హక్కుల కోసం నిరంతర పోరాటం

నిజాంపేట్ లో సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణ జాతి ఐక్యతకు దశాబ్ద ఘనత



**అక్షర విజేత, దుండిగల్ :-** సామాజిక న్యాయం రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ కోసం పోరాడుతున్న సేవాలాల్ సేన మరో మైలురాయిని అందుకుంది.ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ ఆశీర్వచనాలతో, "యుద్ధానికి సిద్ధం కండి" అన్న పిలుపుతో ఆవిర్భావమైన ఈ సంస్థ, నేటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి, ఎన్నో విజయాలను సాధించింది. ప్రతి బంజారా బిడ్డలో ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యం పెంపొందించే క్రమంలో సేవాలాల్ సేన చేసిన కృషి ప్రశంసనీయమైంది.ఈ దశాబ్ది వేడుకలలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్ నాయక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ హాజరై జండా ఆవిష్కరించారు అనంతరం సేవాలాల్ సేన ప్రతినిధులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా, రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా అమాయక లంబాడి, బంజారా గిరిజనుల జీవన పరిస్థితులు మారలేదని, అందుకే సమర శంఖాన్ని పూరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేతావత్ హర్యా నాయక్, జాతీయ సంస్కృతిక అధ్యక్షులు ఎస్పీ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్, భూక్యా రమేష్ నాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, ఉపాధ్యక్షులు వినోద్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.అలాగే సభావాత్ కిషన్ నాయక్, బాలచందర్ నాయక్, సంతోష్ నాయక్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు తారచంద నాయక్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు బుజ్జి బాయ్, సోలో తదితరులు, కమిటీ కార్యకర్తలు, అభిమానులు, బంజారా నాయకులు పెద్ద ఎత్తున హాజరై జాతి ఐక్యతను చాటారు.ప్రతి రోజు దశాబ్ది ఉత్సవ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిపి జాతి ఐక్యతను చాటడమే సేవాలాల్ సేన నేతలు స్పష్టం చేశారు

## నూతనంగా రెబ్బెన కు వచ్చిన ఎస్ ఐ గారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఇటీవల రెబ్బెనకు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్.ఐ ఏ వెంకటకృష్ణ సోమవారం రోజు కాంగ్రెస్ నాయకులు వారి కార్యాలయం యందు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోడెం సుదర్శన్ గౌడ్ మోడెం చిరంజీవి గౌడ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్ దుర్గం రాము మోర్లే రఘుపతి గోగార్ల రాజేష్ దుర్గం రాజేష్ అజయ్ జైస్వాల్ శాంతి గౌడ్ వడ్డె నగేష్ మండల తిరుపతి ఇగురపు రవి వేమూర్ల వెంకటేశ్వర్లు ఇందూరి మహేందర్ ఎరబోతుల నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 17న జరిగే సెమినార్ ను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జి.వి. వి. ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాటం- వాస్తవాలు- వక్రీకరణలు అనే అంశంపై జరిగే సెమినార్ ను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన పార్టీ, ప్రజా సంఘాల జిల్లా బాధ్యుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూనైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థనన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినరాని అన్నారు.మీర్ ఉస్మాన్ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థనంలోని ప్రజలపైవేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేశారాని అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినరాని అన్నారు.ఉర్దూ భాషను ప్రజలపై బలవంతంగా రుద్దలానే ప్రయత్నలకు వ్యతిరేకంగా పోరాడినరని అన్నారు.వెట్టిచాకిరీ తో ప్రజలను దోచుకునే వరని అన్నారు.రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని అన్నారు.భారత సైన్యాలు నిజాం రాజును లొంగదిసుకున్నారని, తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినరాని అన్నారు.రైతుల పంటలకు కజేయాలనే నైజాం నవాబ్ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు విరోచతంగా పోరాడినరాని అన్నారు.దొడ్డి కొమురయ్య అమరత్వంతో హైదరాబాద్ సంస్థణంలో ప్రజలు సాయుధ పోరాటాన్ని ఉదృతం చేసినరాని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధా పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిందని అన్నారు.4000 మంది ప్రాణాలు కోల్పోయినరాని అన్నారు.3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెట్టిచ్చాకిరికి వ్యతిరేకంగా పోరాడి నరని అన్నారు. వడ్డీ రేట్లు తగ్గించారాని, అడవులపై గిరిజనులకు పూర్తి హక్కులు వచ్చినాయని అన్నారు.రజాకార్ల ఆగడలను అడ్డుకునేందుకు ప్రజలు పోరాటాలలోకి వచ్చారని అన్నారు.తెలంగాణ సాయుదా పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినరాని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఏనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాల్గొనలేదని అన్నారు.కానీ నేడు తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సిపిఎం జాతీయ నాయకురాలు బృందాకరత్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, దండ వెంకటరెడ్డి, మద్దెల జ్యోతి, మేకన బోయిన శేఖర్, నాయకులు షేక్ జహంగీర్, చిన్నపంగా నరసయ్య, ఉప్పుల రమేష్, గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ

పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ కె నరసింహ ఐపీఎస్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. మహిళల భద్రత పట్ల పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు, ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినులను, మహిళలను వేదింపులకు గిరిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అన్నారు. కుటుంబ తగాదాలు, భూమి సంభందించిన తగాదాలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి, భౌతిక దాడులకు పాల్పడి కేసులపాలు కావద్దు అని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

## దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

కార్యక్రమంలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్.



**అక్షర విజేత చింతకాని:-** చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో ఆవుల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారంనాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లక్ష్మి వా రి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న మాతృమూర్తి మరణించడం వారి కుటుంబానికి, తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. మేమున్నామంటూ భరోసా కల్పించారు . అక్కడికి చేరుకున్న కొంతమంది యాదవులు సమస్యలపై ప్రస్తావించగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖజానా తీరని లోటు బడ్జెట్లో ఉందని, ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారం జరుపుకుంటూ చేస్తుందని, ఇటీవల కురుమ యాదవుల సమస్యలపై హైదరాబాదులో మంత్రులను ముఖ్యమంత్రిని కలిసి ప్రస్తావించడం జరిగిందని, అంతేకాకుండా మన తాతల తండ్రుల కాలం నాటి గొర్రెల పెంపకం వృత్తి తో పాటు నేడు చదువుకు ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తు అంతా చదువుకున్న వారిదేనని, చదువు లేకపోవడం వలన మనం వెనకబడిపోతున్నామని, రాజకీయంగా కూడా ముందుకు పోలేకపోతున్నామని, దీనివల్ల ఐక్యంగా ఉండలేకపోతున్నామని తెలిపారు. బీసీ కులాలలో మన కులం అధికంగా ఉన్నప్పటికీ, ఐకమత్యంగా లేకపోవడం వలన, మనలను విభజించి పాలిస్తున్నారని, రాజకీయపరంగా మనకు రావాల్సిన హక్కులను రానీయకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటరామయ్య రాసాల మోహన్ రావు, లిక్కి కృష్ణారావు జక్కుల నాగేశ్వరరావు మేకల నాగేశ్వరరావు, దుర్గం శ్రీను ఆవుల నరసింహారావు సోమ సత్యనారాయణ , దుర్గం తిరుమల రావు, ఆవుల కొరివీరయ్య, కొండయ్య ముత్తే బోయిన రామ్మూర్తి నగేష్, పరుశురాం పొదిల భూపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతికహక్కు బిజెపికి లేదు

కమ్యూనిస్టు పార్టీ పోరాటాలతోనే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం.

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.




**అక్షర విజేత: చిగురుమామిడి:** కమ్యూనిస్టు పార్టీ నేతల ప్రాణ త్యాగాల మూలంగా,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని,సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ ఇందుర్తి,ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లి చిగురుమామిడి,రేకొండ బొమ్మనపల్లి గ్రామాలలో నిర్వహించారు. అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు.పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా,ఆకలి మంటలు,ఆర్థనాదాలు, అణచివేతలకు వ్యతిరేకంగా,భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖాలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నవాబుల పరిపాలనలో కొనసాగుతున్న హైదరాబాద్ రాష్ట్రానికి తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని, హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల,దేశ్ ముఖ్,రజాకార్ల చేతిలో చితికి పోతున్న ప్రజల మాన,ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బద్ధం ఎల్లారెడ్డి,రావినారాయణరెడ్డి, మక్దూం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారని వారి పిలుపుతో వేలాది గ్రామాలలో లక్షలాదిమంది సాయుధ పోరాటానికి ముందుకు వచ్చారని, అనేక గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సంఘాలు నిర్మించి నిజాం రజాకార్ పోలీసులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. వెట్టిచాకిరీ రద్దు చేయాలని, బానిసత్వం పోవాలని,దున్నేవాడికే భూమి వంటి నినాదాలతో అనేక కార్యక్రమాలతో ఊరువాడ ఉప్పెనలా ఉద్యమించారని గుర్తు చేశారు.కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న సాయుధ పోరాటం మరింత ఉధృతమవుతున్న తరుణంలో నైజాం నవాబు ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. బిజెపి నేతలు తెలంగాణ విమోచన దినమంటూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అది ముమ్మాటికీ తెలంగాణ విలీన దినోత్సవమేనని అన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్న తరుణంలో కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ నేతలు కీలకంగా వ్యవహరించారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అగ్ర నేత బద్ధం ఎల్లారెడ్డి తో పాటు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి లాంటి ఎంతోమంది గొప్ప నేతలు సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారని, ఈ ప్రాంత ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఐ శ్రేణులు కంకణ బద్దులు కావాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న చిగురుమామిడి మండలంలో రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరవేయడం కోసం అందరూ పనిచేయాలని, అమరులు చూపిన బాటలో నడుస్తూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీనీ బలోపేతంచేయడం కోసం కృషి చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి,బత్తుల బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ, లంకదాసరి కల్యాణ్,బి.యుగేందర్ ,మండల కార్యదర్శి సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపెల్లి వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,మాజీ మండల కార్యదర్శి ఎనగందుల రాజయ్య,మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కూన లెనిన్,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, ఇల్లందుల రాజయ్య,మంద ఎల్లయ్య,ఎలగందుల రాజు,అల్లేపు జంపయ్య,కయ్యం తిరుపతి, కాత మల్లయ్య,నీల వెంకన్న ,రామస్వామి,తదితరులు పాల్గొన్నారు

## హర్షగూడలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని డీఈవో, తో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేయాలనీ సూచించారు.ఈ ప్రభుత్వం అమ్మఆదర్శ పాటలశాలల కమిటీలు వేశామని కమిటీల ద్వారా బడ్జెట్ ఇస్తున్నామని, ఆ నిధులతో టాయిలెట్స్ మౌలిక వసతులు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం, పాఠశాలల్లో మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చెందగా ఉందని..ఈ ప్రభుత్వానికి పాఠశాలల్లో కనీస సౌకర్యాలైనటువంటి టాయిలెట్స్ అయినా బాగుచేసే చేత కావడం లేదని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పాఠశాలలు బాగుండేవని ఎమ్మెల్యే ముందు వాపోతున్న ఉపద్యాయని ఉపాధ్యాయురాలు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యల పరిష్కారానికి కృషి





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైవే నిర్మాణ పనులను రైతులు అడ్డుకోవద్దు

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సత్తుపల్లి ఎమ్మెల్యేతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సంబంధిత వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే సూచనల మేరకు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హై వే కు సంబంధించి రైతుల సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని, జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు డిమాండ్ ను జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని, హైవే వద్ద ఉన్న డ్రెయిన్స్ సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. భూ సేకరణ సంబంధించి రేట్ ను తన పరిధి మేరకు ఆర్బిట్రేషన్ లో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు అన్యాయం చేయాలని ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, జాతీయ రహదారి రావడం వల్ల మన భూముల విలువ పెరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను ధర్నాలతో అడ్డుకోవద్దని కలెక్టర్ కోరారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల మేరకు న్యాయం చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న 40 కి.మీ. కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కు తప్పనిసరిగా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు ఉండాలని, లేని పక్షంలో రైతులకు చాలా ఇబ్బందులు వస్తాయని, వరదల సమయంలో నీరు పొలాలకు వెళ్లడం వల్ల ఆర్థికంగా కూడా రైతులు నష్టపోతారని, వీరికి తగిన న్యాయం చేయాలని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు వేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా చేయాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో రోడ్ల విధ్వంసం జరిగిందని అక్కడ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ వల్ల రైతులకు వ్యవసాయం చేయడం సాధ్యం కావడం లేదని, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని అన్నారు. హైవే నిర్మాణ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సర్వీస్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హై వే పి.డి. దివ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిస్ట్ సైద్ధాంతిక నిబద్ధతకు నిదర్శనం నర్రా రమేష్





వ్యక్తి గత జీవితం కన్నా పార్టీ నే మిన్నగా భావించిన నేత

ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సంస్మరణ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

**అక్షర విజేత ఖమ్మం:-** మార్క్సిజం సైద్ధాంతిక నిబద్ధత తో జీవితాంతం పనిచేసిన నేత నర్రా రమేష్ అని, వ్యక్తి గత జీవితం కన్నా పార్టీ ప్రయోజనాలకే పెద్దపీట వేశారని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ సంస్మరణ సభ ఆదివారం ఖమ్మంలోని మంచికంటి భవన్ లో ఆ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు పోతినేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి,యువజన,ప్రజా నాట్యమండలి లో ఏ రంగంలో ఉన్నా, ఏ బాధ్యత లో ఉన్నా చివరి వరకు ఓపికగా ఉండి ఫలితాన్ని సాధించే వారని అన్నారు. ఆనాడు దేశంలో విచ్ఛిన్నకర ఉద్యమాలు వచ్చినప్పుడు వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులను సమీకరించడంతో పాటు ఎస్.ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ ల బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆనాడు జిల్లాలో డీ వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 2800 వయోజన విద్యా పాఠశాలలు నిర్వహించడం లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఖమ్మం ఉద్యమాల్లో ప్రతీ దానిలో తన పాత్ర ఉందని అన్నారు. ఆనాడు ఖమ్మం మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ఛైర్మన్ స్థానాన్ని గెలుపొందటం లో ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ ఏది నిర్ణయిస్తే దానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి నర్రా రమేష్ అని తెలిపారు. కౌన్సిలర్ గా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం దేశం లో చోటు చేసుకుంటున్న మార్పులు, పరిణామాల నేపథ్యంలో నర్రా రమేష్ లాంటి వ్యక్తులు పార్టీ కి అవసరమని, నిబద్ధత కలిగిన నేత మరణించడం పార్టీకి తీరని లోటు, ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిల్లుపునిచ్చారు. ఉద్యమంలో బహుముఖ పాత్ర పోషించిన వ్యక్తి నర్రా రమేష్ సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మార్క్సిస్టు ఉద్యమాల్లో బహుముఖ పాత్ర పోషించిన వ్యక్తి నర్రా రమేష్ అని సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.పార్టీ నాయకుడిగా కార్యకర్తలను తయారు చేయడం లో, స్టడీ సర్కిల్ లు, క్లాసులు బోధించడంలో మంచి దిట్ట అని అన్నారు.రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా పనిచేసినా ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజల సమస్యల పరిష్కారానికే పని చేశారన్నారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఓటమిలకు కుంగ కుండా , గెలుపు లకు పొంగకుండా చివరివరకు మార్క్సిస్టు గానే ఉన్న గొప్ప నాయకుడని అన్నారు. అటువంటి రమేష్ ను ఆదర్శం గా తీసుకొని నేటి తరం పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతి, బండి రమేష్, బండి పద్మా, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనువాసురావు, సుబ్బారావు , జబ్బర్, మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనువాసురావు, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన , యర్రా గోపి, బండారు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ రిలీఎ ఫండ్ పేదలకు వరం కె ఎల్ ఆర్

ఆర్యోగ తెలంగాణే సీఎం రేవంత్ రెడ్డి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** కాంగ్రెస్ హయాంలో వేలాది కుటుంబాలకు చెక్కులు సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబుకు కిచ్చెన్న ధన్యవాదాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది కుటుంబాలకు సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్ఆర్, కార్యాలయంలో 50 మంది రోగులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ.పేద రోగుల శస్త్ర చికిత్సలు, వైద్యానికి అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల కార్పొరేట్ వైద్యం అందిస్తూనే.అందని వారికి సీఎంర్ఫ్ ద్వారా కుటుంబాలకు సాంత్వన చేకూర్చుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం తోపాటు గూడు లేని ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని కేఎల్ఆర్, గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు కిచ్చెన్నగారు. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధితోపాటు ఆరు గ్యారెంటీలు, మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. త్వరలో సీఎంర్ఫ్ చెక్కులను ఇందిరమ్మ కమిటీలు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకే వచ్చి రోగులకు అందజేస్తారని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ 44 వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన





అక్షర విజేత ఖమ్మం:- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధేశాల మేరకు 44 వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ చేతుల మీదుగా లెనిన్ నగర్ లోని బస్ డిపో రోడ్డు గుట్ట ప్రాంతం లో షేక్.నూర్జహాన్ ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేయటం జరిగింది.ఈ కార్యక్రమము లో 44 వ డివిజన్ వార్డు ఆఫీసర్,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గోనటం జరిగింది.

# ఎర్రుపాలెంలో మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలి.. సిపిఎం

ప్రజావాణిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

అక్రమార్కులపై చర్యలు చేపట్టాలి

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరావు.జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్



**అక్షర విజేత ఎర్రుపాలెం:** పకృతి సంపదను కొల్లగొడుతూ అక్రమ మట్టి మాఫీ ఆగడాలను అరికట్టి అట్టివారిపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.హద్దు అదుపు లేని అక్రమార్కులను పట్టించుకునేనాధుడు లేడని ప్రజలు వాపోతున్నారన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల మట్టి గుట్టలను క్వారీలుగా ఏర్పాటు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని,ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతూన్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు విన్నవించారు. రోడ్లపై వందలాది వాహనాల రాకపోకల వలన, అధిక లోడుతో మట్టిని తలస్తుండటంతో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని అన్నారు. తెలంగాణ నుంచి ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద ఎత్తున రేయి పగలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ తోలకాలు తోలుతున్నారు.స్థానిక ప్రజలకు దుమ్ము, ధూళి,ధ్వని వాయు కాలుష్యాల వలన ప్రజారోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. పొలాల్లో పంటలకు నష్టం వాటిల్లటం వలన దిగుబడి తక్కువ వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. భవిష్యత్తు ప్రకృతి వైపరీత్యాలకు ముంపు వాటిల్లుతుందని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ తవ్వకాల గురించి పలుమార్లు స్థానిక ఎర్రుపాలెం తాసిల్దార్ దృష్టికి తీసుకుపోయిన ఎటువంటి చర్యలు చేపట్టకుండా లోపాయి కారిగా వ్యవహరించారని ఫిర్యాదు చేశారు. కావున తమరు స్వయంగా పరిశీలించి అక్రమ గ్రావెల్ తోలకలను అరికట్టాలని, సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టగలరని విజ్ఞప్తి చేశారు. అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకొని నష్టపరిహారం రికవరీ చేయించి వారిని కఠినంగా శిక్షించాలని కలెక్టర్ ను కోరారు. దీనిలో భాగంగా దీని పతులను గనులు శాఖ,పర్యావరణ శాఖ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ, ఆర్డిఓ శాఖ లకు పంపినట్టు సూచించారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు,నల్లబోతుల హనుమంతురావు, నాగులవంచ వెంకటరామయ్య, తల్లపురెడ్డి సీతారామిరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సేవా సమితి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అక్షర విజేత :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, ఉపాధ్యక్షులుగా ఓరగంటి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సామల్ల రాజకుమార్, సంయుక్త కార్యదర్శిగా సిరికొండ రాజు, కోశాధికారిగా కొక్కు శ్రీనివాస్ లుగా గౌరవ సలహాదారులుగా రొట్టె శ్రీనివాస్, పిప్పరి గంగాధర్, కార్యవర్గ సభ్యులుగాచందనగిరి నరేందర్, నేతుల గంగరాజము, శ్రీపాద లక్ష్మీనారాయణ, మెడపట్ల లక్ష్మీరాజం, బిట్ల రాజం గ్రామ నాయకులు, కుల సంఘ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్

**అక్షరవిజేత. దేవరకొండ :** 69వ ఎస్ జి ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ సెలెక్షన్లు స్థానిక శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ సౌజన్యంతో ఈనెల 18వ తేదీన ఉదయం 9.30 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బాయ్స్ దేవరకొండ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి ఈ క్రీడల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల జట్లు పాల్గొననున్నాయని దేవరకొండ మండల విద్యా అధికారి మాతృ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ జయమ్మ మాట్లాడుతూ అండర్14 విభాగం: 01.01.2012 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులు అండర్17 విభాగం 01.01.2009 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులు అని వివరించారు అలాగే కబడ్డీ విభాగంలో బరువు పరిమితులు ఈ విధంగా నిర్ణయించబడ్డాయి

అండర్ 14 బాలికలు 48 కిలోల లోపు

అండర్ 14 బాలురు 51 కిలోల లోపు

అండర్ 17 బాలురు బాలికలు 55 కిలోల లోపు


ఈ టోర్నమెంట్లో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడల్లో పోటీలు మరియు ఎంపికలు జరుగుతాయి కాబట్టి అన్ని మండలాల పిడి , పి ఈ టి లు తమ విద్యార్థులను బోనాఫైడ్ సర్టిఫికెట్లతో సమయానికి తీసుకురావాలని, విద్యార్థులు తప్పనిసరిగా ఎంపికల్లో పాల్గొనాలని ఎంఈఓ మాతృ నాయక్ ఎస్ జి ఎఫ్ ఇంచార్జ్ జయమ్మ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# వికలాంగుల వితంతువుల పెన్షన్లు పెంచాలని ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి




**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వితంతువులు, మరియు వికలాంగులు, వృద్ధాప్య పింఛన్లు, పెంచాలని శివంపేట మండల కేంద్రంలో మండల ఎమ్మార్వో అధికారి కమలాద్రి చారి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల ఫోరం అధ్యక్షులు బాసంపల్లిస్వామి గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొడ్డు కుమార్, అధికార ప్రతినిధి అబ్బి గారి నర్సింలు, మరియు మండలంలోని వివిధ గ్రామాల వికలాంగులు వృద్ధులు ఒంటరి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి మెమొరాండం సమర్పించారు.అంగన్వాడీలను నిర్వీర్యం చేసే విధంగా ప్రీ ప్రైమరీ స్కూల్లను ఏర్పాటు చేయడం తగదని, వాటిని అంగన్వాడీ టీచర్లకే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి సర్కార్ 18 వేతనం అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యలు న్యాయమైనవే. మీ తరఫున రాబోయే అసెంబ్లీలో గళం విప్పుతాను. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మీ పక్షాన పోరాటం కొనసాగిస్తాను" అని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ దర్గా భూములపై దౌర్జన్యం

ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో ఇనాం భూములు

ఆర్డీవో కు వినతిపత్రం అందజేత




**అక్షరవిజేత. దేవరకొండ :** నల్లగొండ జిల్లా దేవరకొండలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావలి ఖాద్రి దర్గా అనేక ఏళ్లుగా భక్తుల పాలిట ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ఈ దర్గాకు చెందిన ఇనాం భూములు ఇప్పుడు కబ్జాదారుల బారిన పడి దౌర్జన్యాలకు గురవుతున్నాయి. దర్గా కు చెందిన ఈ విలువైన భూములను పట్టణానికి చెందిన కొంతమంది బడా బాబులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారు. దర్గాకు చెందిన భూములు దేవరకొండ పట్టణం మధ్యలో అత్యంత వ్యూహాత్మకమైన ప్రాంతాలలో ఉన్నాయి. ఈ భూముల విలువ లక్షలలో ఉండడంతో అక్రమార్కుల కన్ను వాటిపై పడింది. దర్గా కమిటీకి, ముతావలిలకు తెలియకుండానే రాత్రికి రాత్రే స్థలాలు చదును చేయడం కంచెలు వేయడం కొన్ని చోట్ల ఏకంగా నిర్మాణాలు చేపట్టడం లాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఈ అక్రమాలకు స్థానిక రాజకీయ నాయకుల అండదండలు కూడా ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న దర్గా ముతావలిలు భూములను కాపాడాలని ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటికే చాలా వరకు భూములు అన్యాక్రాంతం అయ్యాయని మిగిలిన భూములనైనా కాపాడాలని దర్గా భక్తులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.దర్గా భూముల ఆక్రమణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని దర్గాకు చెందిన భూములను దర్గా కమిటీకి తిరిగి అప్పగించాలని స్థానికీలు కోరుతున్నారు. ఈ దౌర్జన్యాలపై ప్రభుత్వం స్పందించి చారిత్రక మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ఈ పుణ్యక్షేత్రాన్ని, దాని ఆస్తులను కాపాడుతుందా అనేది ఇప్పుడు చూడాలి. ఈ కార్యక్రమంలో దర్గా ముతావలిలు సయ్యద్ బాబా అహ్మద్, సయ్యద్ అంజాత్,సయ్యద్ సిద్దిక్, సయ్యద్ సాబేర్,సయ్యద్ ఖజా పషా, సయ్యద్ అలీ లు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సేవ మండల పక్వాడా కార్యాశాల కార్యక్రమం

ముఖ్యఅతిథి హాజరైన బుద్ధ శ్రీనివాస్ తోట నరేష్ పాటేల్ తదితరులు..








**అక్షర విజేత, కీసర దమ్మైగూడ :** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా పక్వాడ మండల కార్యశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మరియు సేవా పక్వాడ 2025 కార్యక్రమ కో కన్వీనర్ శ్రీ మతి బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్ విచ్చేసి మార్గ నిర్దేశం చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్ ,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్ , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కుత్రోజు శేఖర్ చారి , దమ్మాయిగూడ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు సామల భరత్ రెడ్డి , ఉపాధ్యక్షులు కేపీడీ అరుణ్ కుమార్ , బిళ్ళకంటి ధర్మేందర్ , ప్రధాన కార్యదర్శి ఠాకూర్ బలరాం సింగ్ , కార్యదర్శి సురేందర్ రెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి మేడం , పద్మావతి , సువర్ణ గౌడ్ , సురేష్ , సాయి కృష్ణ , రాజేందర్ కుమార్ కృష్ణ కిషోర్ , ఎక్స్ సర్వీస్మెన్ రామేశ్వర ప్రసాద్ , చిరంజీవి , ఎస్సీ మోర్చా అధ్యక్షులు హరిప్రసాద్ , చక్రపాణి , బాలయ్య , హితేష్ మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేయుచున్నాము.

## శ్రీ దుర్గా దేవి సేవా సమితి

కమిటీ ఏకగ్రీవం



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని ఇప్పకాడ శ్రీ దుర్గా దేవి సేవా సమితి కమిటీని భక్తుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుగ్యాల రవీందర్రావు అధ్యక్షులుగా బేతి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులుగా నేతుల మహేష్, పల్లికొండ రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా యాచమనేని సంతోష్ రావు కోశాధికారిగా కనికరపు రాజేష్ లు గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు . ఈ కార్యక్రమం అనంతరం శ్రీ దుర్గా దేవీ శరన్నత్రోత్సవాల కార్యక్రమ సరళి కరపత్రాన్ని నూతన కమిటీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు యువకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో ఇప్పకాడ శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రులలో జరపబడే కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు అధ్యక్షులు బేతి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు నేతుల మహేష్ ,పల్లికొండ రాజ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి యాచమనేని సంతోష్ రావు కోశాధికారి కనికరపు రాజేష్ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## అనంతారం-రహీంఖాన్ పేట రోడ్డు మరమ్మతులు చేపించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం రహీంఖాన్ పేట గ్రామ బిటి రోడ్డు వర్షాల వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బస్సు సౌకర్యాలు నిలిపివేసినందున ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను గురిచేశాయి.ప్రజలు ఆవేదనతో ఎవరు పట్టించుకుంటలేరు అని గ్రామ నాయకులైన మండల అధికారులైన ప్రజాప్రతినిధులైన పట్టించుకోవాలని సోషల్ మీడియాలో అగ్రహం వ్యక్తం చేయగా,సోమవారం అనంతారం గ్రామ కాంగ్రెస్ నాయకులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేపించారు.ముఖ్యంగా గ్రామ యువ నాయకుడు వొల్లాల వెంకటేశం ముందడుగు వేసి,ప్రజల ఇబ్బందిని గుర్తించి తన సొంత ఖర్చుతోనే 20 ట్రిప్పుల మొరంతో గుంతలను పూడిపించి రహదారిని మరమ్మత్తు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన సేవ భావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత-నాగయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్,పార్టీ నాయకులు మచ్చ ప్రభాకర్,కొండి కొప్పుల సుధాకర్,చొప్పరి నాగరాజు, మునిగంటి శ్రీకాంత్,చిన్న నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఇంజనీల దినోత్సవ శుభాకాంక్షలు

జీవి వి ఎల్ నరసింహారావు 23వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు.



**అక్షర విజేత ఖమ్మం:**-భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య వారి జయంతి రోజున జరుపుకునే జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర అపూర్వమని, వారి సృజనాత్మక ఆవిష్కరణలే జాతికి మార్గదర్శనం చేస్తున్నారని గుర్తుచేసుకున్నారు. ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యా ప్రదాతగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రత్యేకతను చాటారన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో వారు చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సీఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాద్ నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు, ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టడంలో ప్రత్యేక చొరవ చూపించారన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ 44 వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

**అక్షర విజేత ఖమ్మం:** – వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధేశాల మేరకు 44 వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ చేతుల మీదుగా లెనిన్ నగర్ లోని బస్ డిపో రోడ్డు గుట్ట ప్రాంతం లో షేక్.నూర్జహాన్ ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమము లో 44 వ డివిజన్ వార్డు ఆఫీసర్,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గోనటం జరిగింది.






## మండల తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన వికలాంగులు







**అక్షర విజేత ఇల్లంతకుంట :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు 4వేల నుంచి 6వేలు రూపాయలు అలాగే వృద్ధులు వితంతువులు ఇతర పెన్షన్ దారులకు 2 వేల రూపాయలు నుంచి 4 వేలు రూపాయలు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది అంటూ 22 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ లు పెంచలేదు అంటూ ఈ పెన్షన్ ద్వారా వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఇతర పెన్షన్ దారులకు సరిపోవడం లేదని నిత్యవసర సరుకుల ధరలు పెరగడం తో ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ డబ్బులు వల్ల నిత్యావసర వస్తువులు కొనుగోలు చెయ్యాలంటే సమస్య గా ఉందని మా కుటుంబాలకు ఇబ్బందిగా ఉందంటూ మాకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మాకు పెన్షన్ లు పెంచాలని లేకుంటే ఇప్పటికే కలెక్టరేట్,మండల తహసిల్దార్ కార్యాలయలను ముట్టడించడం జరిగిందంటూ మాకు న్యాయం చేయకుంటే రాష్ట వ్యాప్తంగా ఉన్న వికలగులమందరం రాజధాని పరేడ్ గ్రౌండ్లో సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది, అని తీవ్ర పరిణామాలు ఎదుర్కో వలసి వస్తుందని సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్ స్టాప్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ ఫరూక్ అహ్మద్ కి వికలాంగులు వారి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల వికలాంగుల సంఘం కన్వీనర్ లక్ష్మారెడ్డి, రాజయ్య, శంకర్,రాములు, ఇతర వికలాంగులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

దుర్మార్గ పాలన

అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి







**అక్షర విజేత. తాండూరు :** ప్రజా పాలన పేరు మీద కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గ పాలన చేస్తుందని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ నూతన విధానాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడిలు కార్యకర్తలు చేపట్టిన సీఎం ఇంటి ముట్టడి పిలుపు మేరకు సోమవారం కొడంగల్ నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెళ్లిన అంగన్వాడీ కార్యకర్తలను, ఆయాలను, సిఐటియు నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన అనంతరం వారందరిని తాండూరు నియోజకవర్గంలోని యాలాల, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లకు పోలీసు వాహనాలతో పాటు అంబులెన్స్ లలో తరలించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మరియు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజాపాలన కాదని దుర్మార్గమైన పాలన అని అన్నారు. సామరస్యంగా తమ సమస్యలను సీఎం ఇంటి ముందు వెల్లడించడానికి వెళ్తే తమను అకారణంగా కొట్టడం కాకుండా పోలీసుల సహాయంతో తమను కట్టడి చేయడం సరైన పాలన కాదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఖబడ్దార్ అని హెచ్చరించారు. రాష్ట్రంలో నూతన ప్రైమరీ విద్యా వ్యవస్థను చేయడం మంచిదే కానీ అందులో అంగన్వాడీలను తొలగించడం సబబు కాదని అన్నారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేదంటే ఈనెల 25వ తేదీన సీఎం సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత

ఎమ్మార్పిస్ మర్కూక్ మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ



**అక్షర విజేత గజ్వేల్ :** ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు వితంతువుల వృద్ధాప్య ఒంటరి మహిళలు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేనేత కార్మికుల పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 పెన్షన్ ఇస్తామని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత నేత బీడీ కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 కు పెంచుతానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హామీకి కట్టుబడిన పెన్షన్ దారుల నుండి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల పెన్షన్ దారుల ఓట్లను దండుకొని గద్దనెక్కడం జరిగింది. ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని పాత పెన్షన్లను సీఎం రేవంత్ రెడ్డి రెట్టింపు చేసి ఇస్తాఅన్న వాగ్దానం మర్చిపోయినరన్నారు. రేవంత్ రెడ్డిని అడగాల్సిన ప్రతిపక్షాలు వాళ్లు వాళ్ల పార్టీ కార్యక్రమాలు చేసుకుంటున్నారు. తప్ప పెన్షన్ దారుల గురించి ఒక్కరు మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు.పక్క రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి రాజకీయ గురువు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే కొత్త పెన్షన్లు పెంచుతానని రెండు నెలల బకాయితోపాటు పెంచిన పెన్షన్లు అందిస్తూ ఉన్నాడుఅని అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్లు సరిగా అందించకపోవడంతో పాటు కొత్త పెన్షన్లు ఉన్న పెన్షన్లను పెంచి ఇస్తామని ఇచ్చిన హామీ మర్చిపోయాడని అన్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పెన్షన్లు పెంచాలి లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంచలంచలుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసి ప్రభుత్వానికి స్తంభింప చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బక్కల శరత్ బాబు, నరేష్, ఇసకంటి బాబు, విహెచ్పిఎస్ స్వరూప బి.లక్ష్మి రాణి ఎండీ.ఆఫ్జాల్ బాష బాలమ్మ,బుచ్చమ్మమైసయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మైతాపూర్ దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**అక్షర విజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షుడిగా వంగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి,సహాయ కార్యదర్శిగా దేశవేణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.






## బాలాపూర్ మండల్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు పెన్షన్ దారులు మహా ధర్నా



**అక్షర విజేత మహేశ్వరం :** విజయవంతం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ, ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ కన్వీనర్ వంక ప్రభాకర్, సీనియర్ నాయకులు డీకే నరసింహ,మస్కూరు సుధాకర్, జనార్ధన్,పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే – అధికార పార్టీ పెంచదు ప్రతిపక్షం అడగదు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి నేటికీ 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు.అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలాపూర్ తాసిల్దార్,కి డిటి,కి వేరువేరున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి పెన్షన్దారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పెన్షన్లు పెంచాడని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తారీకునే పెన్షన్లు ఇస్తున్నాడని చంద్రబాబు నాయుడు గారిని అభినందించారు. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు,ని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల కామాచి మహేష్, ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్ విజయకుమార్ లింగస్వామి చాగంటి పుల్లయ్య కొండమీద శ్రీనివాస్, రవి, చంద్రశేఖర్, నవీన్, నరసింహ, అంజి,కుమార్ కల్పనా శీను.దుర్గ జంగమ్మ.మూర్తి.ప్రవీణ్. సురేష్. కల్పన.చంద్రకళ. విజయ్. కుమార్. సురేందర్.శేఖర్. సంతోష్.శేఖర్. భాస్కరాచారి.విజయ్ కుమార్. ప్రభాకర్.శేఖర్.సత్యనారాయణ.గజేందర్. బాలమణి.సురేష్.శంకర్. తదితరులు పాల్గొన్నారు,

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ కు కన్నీటి నివాళి

చిన్నంబావి మండల ఎంపీడీవో రామస్వామి, పంచాయతి కార్యాలయ సిబ్బంది .



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి చిత్రపటానికి ఎంపీడీవో రామస్వామి మరియు కార్యాలయ సిబ్బంది. పూలమాలవేసి కన్నీటి నివాళులు అర్పించారు.వారు ఈ సందర్భంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం ఎంపీడీవో ఆఫీసులోని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సోమిరెడ్డి విధులు నిర్వహిస్తున్నాడు. గత రెండు నెలలుగా జీతాలు లేక మరియు కుటుంబ అర్థిక పరిస్థితులు, బాగు లేక ఈరోజు సోమిరెడ్డి చనిపోవడం ఎంతో బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వాలు నెల నెల చాలి చాలని జీతాలకు పనిచేస్తున్న చిన్న ఉద్యోగస్తులు దృష్టిలో పెట్టుకొని ప్రతి నెల జీతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరుతున్నామని తెలియజేశారు. ప్రతి నెల, నెల సరి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాము, యధా విధిగా ప్రతి నెల జీతం వచ్చేది అయి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాకపోవచ్చు అని అన్నారు. కుటుంబంలో పూట గడవక పూట గడవని పరిస్థితి ఏమి చేయాలో అర్థం కాక ఈ పని తప్ప వేరే పని చేసుకోలేక కుటుంబాన్ని సాకలేకపోతున్నాము అని ఈ సందర్భంగా అన్నారు. సాలిసాలని జీతాలతో, నెలలు నెలలు గడుస్తున్న జీతం రాకపోవడం. వేరే పని చేసుకునే పరిస్థితి లేక దుర్భారమైన జీవితంలో గడుపుతున్నామని వారు అన్నారు. సోమిరెడ్డి ప్రతిరోజు లాగే విధుల్లోకి వెళ్లి 4:30 నిమిషాలకు నలగొండలో జన్మభూమి రైలు కింద పడి సూసైడ్ చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఉద్యోగస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో ఆవేదనకు గురయ్యారు. ఈరోజు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి మా మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు మా మధ్య లేకపోయినా మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎంపీడీవో రామస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఈశ్వర్, నరేష్, కార్యాలయ సిబ్బంది తెలియజేస్తున్నాము అని అన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని అన్ని పార్కులకు మహర్దశ కార్పొరేటర్ బన్నాల







**అక్షర విజేత, ఉప్పల్ చిలకనగర్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో కోటి రూపాయల ప్రతిపాదనలు చేసిన కార్పొరేటర్ బన్నాల చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ( యు బి డి ) హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డై డైరెక్టర్ అన్నపూర్ణ తో కలిసి డివిజన్లోని పలు కాలనీల లోని పార్కులను సందర్శించి సాంక్షన్ అయిన పనులను పర్యవేక్షిస్తూ కొత్త పనులకు సాంక్షన్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పార్కులో కాంపౌండ్ వాల్ కు మరమ్మత్తు మరియు వాల్ పెయింటింగ్, అదేవిధంగా నూతన గేట్ ని మరియు వాటర్ బోర్ ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ లోని ఫ్రీడమ్ పార్కులో సాంక్షన్ అయిన వాకింగ్ ట్రాక్ నీ బెంచీలని మరియు ప్రహరీ గోడని వెంటనే కాంట్రాక్టర్ తో పనులను చేపియాల్సిందిగా కోరడం జరిగింది. నార్త్ కళ్యాణపురిలో కాలనీలో ప్రమాదకరంగా ఉనా ట్రాన్స్ఫార్మర్ నీ పార్కు బయటకి షిఫ్ట్ చేయాల్సిందిగా , సాంక్షన్ అయిన వాచ్మెన్ రూముని, టాయిలెట్స్ ని వెంటనే కాంట్రాక్టర్ తో చేపియాల్సిందిగా కోరుతూ, పార్కులో ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నారని పార్కులో ఉన్న మొక్కలను మరియు జిమ్ ఎక్కువ మరియు ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ నీ విరగొట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్తూ పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది.కళ్యాణపురి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. బ్యాంక్ కాలనీ పార్కులో వాచ్మెన్ రూమ్, సీసీ కెమెరాలు, చిల్డ్రన్ ప్లేకుమెంట్ నీ ,అదేవిధంగా టాయిలెట్లను ఈశాన్యం మూల నుంచి తొలగించి వేరే మూలకి మార్చసిందిగా కోరడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ రాఘవేందర్ నగర్ కాలనీలో ఆనుకొని ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్, గజబు, బెంచీలు ఓపెన్ జిమ్ మరియు ప్లే టేబుల్స్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది ఎహార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ పూర్ణ మాట్లాడుతూ పార్కులలో కావాల్సిన నూతన ప్రతిపాదనలను వీలైనంత తొందరలో సాంక్షన్ చేయిస్తానని , అదేవిధంగా శాంక్షన్ అయిన పనులను వెనువెంటనే కాంట్రాక్టర్లతో పూర్తి చేయిస్తానని తెలిపారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ గారికి శాల్ తో సత్కరించి బాలాజీ ఎంక్లేవ్ పార్కులో నూతన గజబోని ,గార్డెన్ గ్రాస్ ని మరియు నూతన బెంచీలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,కోకొండ జగన్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వలి, నార్త్ కళ్యాణపురి అధ్యక్షులు శివారెడ్డి కళ్యాణపురి సెక్రటరీ వికాస్ , బ్యాంకు కాలనీ అధ్యక్షులు గపూర్ కార్యదర్శి సందీప్ భూషణ్, వెంకటేశం మరియు వారి కమిటీ సభ్యులు, పాల్గొన్నారుఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ కు కన్నీటి నివాళి.

# మనో వికాసానికి



బాల సాహిత్యమే పునాదిమానవ జీవితానికి బాల్యం ఆధారభూతమైన దశ. ఈదశలో పిల్లల మనస్సు ఆకర్షణకు లోనవుతుంది, ఊహలకు గొప్ప స్థావరంగా ఉంటుంది. అలాంటి దశలో వారు చదివే, వినే, చూసే, అనుభవించే అంశాలే భవిష్యత్తు కాలంలో వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. పిల్లలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రేమ, ఆహారం, స్వచ్ఛమైన గాలి, ఆటలు ఎంత అవసరమో కళలు, కథలు, కవితలు, సంగీతం కూడా అంతే అవసరం. బాలసాహిత్యం అనేది పిల్లల కోసం రాసేది. అలా రాసిన బాల సాహిత్యం పిల్లల్లో తమదైన ఊహాశక్తి, జ్ఞానం, నైతిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

కథలు, కవితలు, నాటికలు, జానపద గాథలు, ఇతర రూపాల్లో లభించే బాల సాహిత్యం పిల్లల మానసిక, భావోద్వేగ, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది. నిజానికి బాల సాహిత్యం ఎదుగుతున్న పిల్లల జీవితాల్లో ఒక అమూల్యమైన సంపద. ఇది వారి మనసును ఆకర్షిస్తూ, విజ్ఞానాన్ని అందిస్తూ, నైతిక విలువలను నేర్పిస్తుంది. భవిష్యత్ సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి బాల సాహిత్యం ఎంతో ముఖ్యమైనది. పిల్లలను ఉత్తమ తరంగా, పౌర సమాజంగా సంసిద్ధం చేయడానికి బాల సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మనం పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందించవచ్చు. బాల సాహిత్యం చదువడం వల్ల పిల్లల్లో ఊహాశక్తి రెక్కలు కట్టుకొని ఎగురుతుంది. మాయాజాల కథలు, సాహస గాథలు వారిలో కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి. ఇవి వారి సృజనాత్మక ఆలోచనలను పెంచి, సమస్యలను వినూత్నంగా పరిష్కరించే సామర్థ్యాన్ని అందిస్తాయి. బాల సాహిత్యం వివిధ రూపాల్లో ఉంటుంది. వాటిద్వారా వారిలో భాషా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. సరళమైన, ఆకర్షణీయమైన శైలిలో రాసిన కథలు, కవితలు వారి పఠన, రచన, శ్రవణ సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి. బాలసాహిత్యం పిల్లలకు సత్యం, ధర్మం, సహానుభూతి, సహకారం వంటి నైతిక విలువలను కూడా నేర్పుతుందనే చెప్పవచ్చు. అలనాటి పంచతంత్రం, ఈసప్ కథలు వంటివి నీతి బోధనల ద్వారా పిల్లల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. వేమన, సుమతి పద్యాలు వాళ్లలో సృజనాత్మకతకు పాదులు వేస్తాయి. అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు చెప్పే కథలు, జానపద కథలు పాటల ద్వారా పిల్లలు తమ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకుంటారు. ఇది వారిలో సాంస్కృతిక గౌరవాన్ని, గుర్తింపును కలిగిస్తుంది.

బాలలు కథలు, కవితలు, పాటలు చదువడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, ఓర్పు, పట్టుదల వంటి గుణాలు పెరుగుతాయి. బాల సాహిత్యం పిల్లల్లో సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను రూపొందిస్తుంది. సమూహ కథలు, స్నేహగాథలు పిల్లలకు సహకారం, జట్టు కృషి, టీం స్పిరిట్ పక్కవారి భావాలను గౌరవించడం లాంటి అంశాలను నేర్పుతాయి. అంతేకాదు, సైన్స్ విజ్ఞాన సంబంధిత కథలు, కవితలు శాస్త్రీయ పిల్లల్లో జ్ఞానాభిరుచిని పెంచుతాయి. కథల ద్వారా పిల్లలు వివిధ భావోద్వేగాలను అర్థం చేసుకుంటారు. దుఃఖం, సంతోషం, భయం వంటి భావాలను నియంత్రించడం నేర్చుకుంటారు. బాల సాహిత్యం పిల్లలకు వినోదాన్ని అందిస్తూనే ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది వారి మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుంది. ఇట్లా బాలల గురించి బాలల సాహిత్యం సినిమాలు సాంస్కృతిక రంగం గురించి చాలా మాట్లాడతాం. కానీ, మన దేశంలో పిల్లల కోసం చేస్తున్నదేమిటి? ఎంత? అని ఆలోచిస్తే జరుగుతున్నది చాలా స్వల్పమనే చెప్పాలి. ముఖ్యంగా పిల్లల సృజనాత్మక రంగంలో జరుగుతున్న కృషి చాలా తక్కువ. మలయాళం, బెంగాలీ, కన్నడ, కొంత మరాఠీ భాషల్లో మాత్రం ఎన్నదగిన కృషి జరుగుతున్నది. తెలుగులో బాల సాహిత్యం విరివిగానే వస్తున్నప్పటికీ ఇంకా నాణ్యమైన రచనలు రావాల్సి ఉన్నది. మరోవైపు బాల సాహిత్యకారులను ద్వితీయస్థాయి సృజనకారులుగా కాకుండా వారికి ఇవ్వాల్సిన గుర్తింపు ఇవ్వాల్సి ఉన్నది. సాహిత్య విషయాలు ఇట్లా ఉంటే సిన్మా సంగతి మరింత దారుణం. పిల్లల కోసం ప్రత్యేకంగా తీసిన వందల బాలల సినిమాలు ముంబై చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ గోదాముల్లో స్తబ్ధంగా పడి ఉన్నాయి. ఇక మన హైదరాబాద్‌లో జరగాల్సిన అంతర్జాతీయ స్థాయి పిల్లల సినిమాల పండుగకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తిలోదకాలిచ్చేశాయి. ఈ స్థితిలో బాల సాహిత్యకారులు మరో అంశాన్ని గమనించాల్సి ఉన్నది. ఇవ్వాళ ప్రాథమికోన్నత విద్యాసంస్థలన్నీ ఇంగ్లీష్ మాధ్యమానికే మొగ్గు చూపుతున్నాయి. భవిష్యత్తులో ఉద్యోగాల కోసమైనా, మరి దేనికోసమైనా ఇంగ్లిష్ తప్పనిసరి అనే వాదంతో తెలుగు బోధన అపురూపమైపోయిందనే చెప్పాలి. ఇక ఐటీ తదితర రంగాల్లో ఉన్నవాళ్లకు తెలుగు చదువడమే గగనమైపోయింది. అందుకే బాలసాహిత్య సృజనకర్తలు కేవలం తెలుగులోనే రాసి ఊరుకోకుండా వాటికి ఆంగ్లానువాదాలను కూడా జతచేసి ప్రచురించగలిగితే ఈ రోజుల్లోని ఇంగ్లిష్ మీడియం స్కూళ్లల్లో వాటికి సముచితమైన స్థానం లభిస్తుంది.

టీవీల్లో, ఇంటర్నెట్‌లో ఇంగ్లిషుకే అలవాటు పడిపోతున్న బాలలకు ద్విభాషా పుస్తకాలు ఎంతో మేలు చేస్తాయి. ఈ దిశలో పెద్దపల్లి లాంటి ఒక మారుమూల ప్రాంతంలో జరిగిన ఒక ప్రయత్నాన్ని అందరి దృష్టికి తేవాలని ఉన్నది. పుల్లూరి జగదీశ్వర్‌రావు అనే బాల సాహిత్యవేత్త 'లిటిల్స్' అనే ఒక కథల పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో రాసి ప్రచురించారు. ఆయన ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో తహశీల్దార్‌గా పనిచేస్తున్నారు. విద్యాధికుడైన ఆయన పలు పత్రికల్లో కూడా వ్యాసాలు రాస్తారు. 'ఎడారి మొక్కలు' కథతో మొదలయ్యే ఈ కథా సంకలనంలో 24 కథలున్నాయి. అలతి అలతి మాటల్లో జీవకారుణ్యం, పర్యావరణం, జీవ వైవిధ్యం, కాలుష్యం వంటి అనేక అంశాలను కథలుగా ద్విభాషల్లో గుదిగుచ్చారు. ఈ కథలను చదివి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆకర్షితుడై 150 పేజీల 'లిటిల్స్' పుస్తకాన్ని తానే ముద్రించి పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లకు పంపిణీ చేయించారు. కలెక్టర్ శ్రీహర్ష రాసిన ముందుమాటలో 'పాఠశాల విద్యను అభ్యసిస్తున్న కాలం బాలబాలికలకు అత్యంత ముఖ్యమైన కాలం. వాళ్లు వ్యక్తులుగా రూపొందే క్రమం అక్కడే మొదలవుతుంది' అన్నారు. అది ముమ్మాటికీ నిజం. పుల్లూరి జగదీశ్వర్‌రావు వలె పిల్లల కోసం ద్విభాషా కథలు, కవితలు రాయడం, కలెక్టర్ శ్రీహర్ష లాగా ప్రోత్సహించి స్కూలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం రాష్ట్రమంతటా, అన్ని జిల్లాల్లోనూ జరగాల్సి ఉన్నది. అట్లయితేనే అర్థవంతమైన బాల సాహిత్యం అందుబాటులోకి వస్తుంది.

# కాప్రా న్యూ గాంధీనగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా గుండె నరేష్ ఎన్నిక





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ న్యూ గాంధీనగర్ కాలనీలో ఆదివారం రోజున కమ్యూనిటీ హాల్ లో కాలనీ అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి పోటీదారులుగా గుండె నరేష్, మరియు నర్సింలు పోటీ చేయగా కాలనీవాసులు తమ ఓటింగ్ ద్వారా నూతన కాలనీ అధ్యక్షులుగా గుండె నరేష్ ను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్, న్యూ గాంధీనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుండె నరేష్ మాట్లాడుతూ కాలనీ వాసులు ఈ ఎన్నికల్లో పాల్గొని మీ అమూల్యమైన ఓటుతో నాపై చూపిన విశ్వాసానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఈ విజయం నా ఒక్కరిది కాదు, మనందరి విజయం అని కొనియాడారు. కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, నర్సింగరావు, తిరుపతి గౌడ్, ఆంజనేయులు, రాము, పెద్దరాజు, మరియు మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు కు భారీగా పోటెత్తిన వరద

40 వేల క్యూసెక్కుల నీరు విడుదల

మంజీర నదీపరీవాహక ప్రజలు

అప్రమత్తంగా ఉండాలి

ఏడుపాయల ఆలయం ముందు నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలు-వరదల వల్ల సింగూరు ప్రాజెక్టు లోకి భారీగా నీరు వస్తున్నందున సోమవారం రాత్రి 9 గంటలకు 40 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయటంతో మంజీర నదీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు కార్య నిర్వాహక ఇంజనీర్ భీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి ఆలయం ముందు, వనదుర్గా ప్రాజెక్టు, పరిసర ప్రాంతాల వరద నీటి ఉధృతితో గంగమ్మ ఉప్పొంగి ప్రవహిస్తుంది.పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించాలని సూచించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి


రూ.1 కోటి తో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం..





**అక్షర విజేత,ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే సోమవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 93లక్షల తో సీసీ రోడ్లు 7లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ హిల్స్ 40 ఫీట్ రోడ్డు నుండి హనుమాన్ దేవాలయం వరకు 65 లక్షలతో తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో ఏఈ రాజ్ కుమార్ . దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్,ఎం సుధాకర్ రెడ్డి,టి విజయ సింగ్ , ఈ మహేందర్ టి శ్రీనివాస్ రెడ్డి,ఏ రవి , జి కొమురయ్య , వెంకటేష్ గౌడ్ ఏ బిక్షపతి ,ఏ రాజు ,ఎండి హుస్సేన్ , పాల్గొన్నారు

# రోడ్డుప్రమాదంలో జయపురం పంచాయతీ కార్యదర్శి దుర్మరణం



**అక్షర విజేత నర్సింహులపేట :** మండలంలోని జయపురం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న గుగూ లోతు వెంకట్రాములు వయస్సు 55 సంవత్సరాలు తన విధులుముగించుకొని, సోమవారం రోజున సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తన ద్విచక్ర వాహనంపై స్వస్థలం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి ఇంటికి బయలుదేరి వెళుతుండగా ఇనుగుర్తి మండల కేంద్రం సమీపానికి చేరుకోగానే ఎదురుగా ద్విచక్ర వాహనాన్ని ఇద్దరు యువకులు వేగంగా నడుపుతూ వచ్చి వెంకట్రాములు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా, క్రిందపడి అక్కడికక్కడే వెంకట్రాములు మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారని తోటి సహోద్యోగులు తెలిపారు.

# ఖమ్మంలో 17న మెగా రక్తదాన శిబిరయి

మోడీ జన్మదినం , విమోచన దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

సేవాభావంతో ప్రజలు ముందుకు రావాలి.

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.



**అక్షర విజేత ఖమ్మం: –** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో ఈనెల 17వ తేదీన మెగా రక్తదాన శిబిరంనిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం ప్రకటించారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు. సేవా భావంతో రక్తదానం చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కాపాడబడతాయని, ప్రతి పౌరుడు ఒక ప్రాణరక్షకుడిగా నిలుస్తారని అన్నారు. మోడీ జన్మదినాన్ని గుర్తించేందుకు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఖమ్మంలో రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన వివరించారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోడీ జన్మదినం ఒకే రోజు రావడం చారిత్రక ప్రత్యేకత. ఈ సందర్భాన్ని గుర్తించేందుకు పార్టీ తరపున శ్రేయోభిలాషులు, యువత, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ప్రజలందరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.

# నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం



వినతి పత్రం అందజేసిన గ్రామ యువకులు

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ హరిజనవాడలో పెండింగ్ లో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల నూతన పాఠశాల భవనం మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రజావాణి లో సిద్దిపేట కలెక్టర్ హైమావతికి వినతిపత్రం అందించిన గ్రామస్తులు కొండనోళ్ళ నరేష్,కర్రోళ్ల బాలకిషన్,శ్రీగిరిపల్లి ప్రవీణ్,గిద్దల కనకరాజు,పలువురు గ్రామస్థులు.విద్యార్థుల సమస్యను తీర్చడానికి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన యువకులను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## ఆన్‌లైన్ ఫుడ్ డెలవరీలో కొత్త మోసం..! జాగ్రత్త పడకుంటే తీవ్రంగా నష్టపోతారు..



తాజాగా వైరల్ అవుతున్న వీడియో ప్రకారం, ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ చేసేటప్పుడు కొత్త మోసం జరుగుతోంది. డెలివరీ బాయ్ ప్రమాదానికి గురయ్యాడని అబద్ధం చెప్పి, ఆర్డర్ రద్దు చేసి, కస్టమర్‌కు రీఫండ్ వస్తుంది. తర్వాత డెలివరీ బాయ్ నేరుగా కస్టమర్ నుంచి డబ్బులు తీసుకుంటాడు. ఈ రోజుల్లో అందరూ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారు. మీరు కూడా అలాగే చేస్తుంటే, కొంచెం జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే మార్కెట్లో కొత్త స్కామ్ వెలుగు చూసింది. ఈ మోసం చాలా సైలెంట్‌గా జరుగుతోంది. ఈ స్కామ్ గురించి తెలుసుకుంటే.. అది కేవలం సిస్టమ్ లోపం అని మీరు అనుకుంటారు. కానీ వాస్తవానికి ఇది రెస్టారెంట్‌కు హాని కలిగించే, కస్టమర్‌లను తప్పుదారి పట్టించే ఉచ్చు తాజాగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. దీనిలో ఒక కంటెంట్ సృష్టికర్త తనతో జరిగిన సంఘటనను అందరితో పంచుకున్నాడు. అది కాస్త వైరల్ అయింది. ఆ వీడియోలో.. నేను నా కోసం పిజ్జా ఆర్డర్ చేశాను. 15-20 నిమిషాల తర్వాత డెలివరీ బాయ్‌కి ప్రమాదం జరిగిందని మాకు కాల్ వచ్చింది. కాబట్టి రెస్టారెంట్ నేరుగా ఆర్డర్ డెలివరీ చేస్తుందని అతను చెప్పాడు. దీని తర్వాత నేను స్వయంగా రెస్టారెంట్ వారిని సంప్రదించాను, అక్కడ మేం డైరెక్ట్ డెలివరీ చేయమని నాకు సమాధానం వచ్చింది. ఇది విన్న తర్వాత నాకు కొంచెం అనుమానం వచ్చింది. దీని తర్వాత అతను స్విగ్గీ కస్టమర్ కేర్‌తో మాట్లాడాడు. ఆ తర్వాత నాకు సమాధానం వచ్చింది. ఆర్డర్ పూర్తి కాలేదు, కాబట్టి మొత్తం డబ్బు తిరిగి ఇచ్చారు. కొద్ది సేపటి తర్వాత డెలవరీ బాయ్ పిజ్జా తీసుకొని వచ్చాడు. మీకు రీఫండ్ వచ్చి ఉంటుంది.. ఇప్పుడు మీరు నాకు పిజ్జా డబ్బులు ఇచ్చేసి ఈ ఆర్డర్ తీసుకోండి సార్ అని పిజ్జా డెలవరీ బాయ్ అన్నాడు. కస్టమర్‌కు అనుమానం వచ్చి రెస్టారెంట్‌కు కాల్ చేశాడు. ఆ రెస్టారెంట్ మేనేజర్ మాత్రం డబ్బు చెల్లించకండి.. పిజ్జా తీసుకోండి అని కస్టమర్‌కు చెప్పడంతో అతనికి అసలు విషయం అర్థమైంది. ప్లాట్‌ఫామ్ ద్వారా కస్టమర్ నుండి ఆర్డర్ తీసుకొని.. దానిని యాక్సిడెంట్ అనే అబద్ధంతో రద్దు చేస్తారు. కస్టమర్‌కి కంపెనీ నుంచి రీఫండ్ వస్తుంది. తరువాత యాక్సిడెంట్ అని అబద్ధం చెప్పిన డెలివరీ బాయ్ ఆ ఫుడ్‌ను కస్టమర్‌కు ఇచ్చి, అతని నుంచి నేరుగా డబ్బును తీసుకుంటున్నాడు. ఇది కంపెనీకి వెళ్లదు.. డెలవరీ బాయ్ జేబులోకి వెళ్తుంది. అతను యాక్సిడెంట్ అని అబద్ధం చెప్పి.. కంపెనీని మోసం చేస్తున్నాడు

## ట్రక్ డ్రైవర్లకు టాటా మోటర్స్ మహిళా ఉద్యోగుల అదిరిపోయే సర్‌ప్రైజ్.. చేతితో చేసిన రాఖీలతో..



ఈ రక్షా బంధన్.. టాటా మోటార్స్ తయారీదారులు, రవాణాదారుల మధ్య అందమైన సంబంధానికి చిహ్నంగా నిలుస్తుంది. జంషెడ్‌పూర్ ప్లాంట్ దుర్గా లైన్‌లోని మహిళలు ట్రక్ డ్రైవర్ల కోసం స్వయంగా తయారు చేసిన రాఖీలు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నంగా నిలుస్తున్నాయి. అవిశ్రాంతంగా శ్రమిస్తూ నిత్యం డ్రైవింగ్‌లో బిజీగా ఉండే డ్రైవరకు ఇది ఒక మధురమైన జ్ఞాపకంగా నిలుస్తుంది. ట్రక్ డ్రైవర్ల జీవితమంటేనే..అవిశ్రాంత పని.. అనుక్షణం అప్రమత్తతో ఉండాలి. ఎంతో మంది డ్రైవర్లు నిద్రలేని రాత్రులు గడుపుతుంటారు. ఈ రక్షాబంధన్ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్.. టీవీ9 నెట్‌వర్క్ భాగస్వామ్యంతో.. సాటిలేని డ్రైవర్ల స్ఫూర్తికి సెల్యూట్ చేస్తుంది. "రక్షా కా బంధన్ టాటా ట్రక్కులు, దేశ్ కే ట్రక్కులు".. అనే నినాదాన్ని బలపరుస్తుంది. టాటా జంషెడ్‌పూర్ ప్లాంట్ దుర్గా లైన్‌లోని మహిళలు చేతితో అద్భుతమైన రాఖీలను తయారు చేశారు. ఇవి సాధారణ రాఖీలు కాదు. ట్రక్ సారథుల కోసం వారి మంచి మనస్సు, ఆశీస్సులతో చేసిన రాఖీలు. అంతేకాకుండా ట్రక్ డ్రైవర్లకు రక్షణ, గౌరవానికి సంబంధించి ప్రేమపూర్వక లేఖలు రాశారు. రాఖీలతో పాటు ఈ సందేశాలను పంపించారు. మహిళల ఈ చొరవ ట్రక్ డ్రైవర్ల సంతోషానికి కారణమైందని చెప్పొచ్చు. ఈ రాఖీలతో రక్షణ అంటే క్రాష్-టెస్ట్ చేయబడిన సేఫ్ అల్ట్రా, సిగ్నా , ప్రైమా టాటా ట్రక్కులు, ఇంజిన్ బ్రేక్‌లు, హిల్ స్టార్ట్ అసిస్ట్ వంటి యాక్టివ్ సేఫ్టీ ఫీచర్లు లేదా ఈ టాటా ట్రక్కులలో డ్రైవర్ మానిటరింగ్ సిస్టమ్, %ూణాూా% ఎంపికలు మాత్రమే కాదనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కొన్ని సార్లు చిన్న పనులు కూడా గొప్ప సంతోషాలకు కారణమవుతాయి. నిశబ్ద బంధాలు, దేశాన్ని కదిలించే ట్రక్కులను నిర్మించడంలో సదరు మహిళలు భాగమవడం గర్వంగా ఉందని కంపెనీ తెలిపింది. ఈ రక్షా బంధన్.. టాటా మోటార్స్ తయారీదారులు, రవాణాదారుల మధ్య అందమైన సంబంధానికి చిహ్నంగా నిలుస్తుంది.

## ఓపెన్‌ఏఐ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుంది..' సత్య నాదెళ్లకు ఎలాన్ మస్క్ వార్నింగ్!




మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల %ఱూ%-5 మోడల్‌ను ప్రారంభించారు. ఆయన స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో దాని గురించి సమాచారం ఇచ్చారు. ఎలోన్ మస్క్ తన పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని అంటూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల 5 ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిని ఆయన ఇప్పటివరక అత్యంత శక్తివంతమైన మోడల్‌గా అభివర్ణించారు. దీనిపై, టెక్ దిగ్గజం ఎలోన్ మస్క్ రాబోయే రోజుల్లో ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించారు. ఇది అజూర్ క్లౌడ్‌పై శిక్షణ పొందిందని, ఇప్పుడు ఇది మైక్రోసాఫ్ట్ 365 కోపిలట్, మైక్రోసాఫ్ట్ కోపిలట్, గిట్‌హబ్ కోపిలట్, అజూర్ %ూా×% ఫౌండ్రీలకు శక్తినిస్తుందని ఆయన అన్నారు 5 మెరుగైన కోడింగ్ నైపుణ్యాలు, అధునాతన చాట్ ఫీచర్లను తీసుకువస్తుందని, ఇది వినియోగదారులు, డెవలపర్లు, సంస్థలకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్ట్ చేస్తూ, రెండున్నర సంవత్సరాల క్రితం బింగ్‌లో 4 ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ప్రయాణం అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. పురోగతి వేగం మరింత పెరుగుతోందని ఆయన అన్నారు. 5 ను మైక్రోసాఫ్ట్ పర్యావరణ వ్యవస్థలో విలీనం చేస్తారు. మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఇప్పుడు %ఱూ%-5 ద్వారా శక్తినిచ్చే స్మార్ట్ మోడ్‌ను కలిగి ఉంటుంది. ఇది మెరుగైన సమాధానాలు, సృజనాత్మక అవుట్‌పుట్‌లను అందిస్తుంది. సందర్భాన్ని బట్టి స్పందిస్తుంది. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగదారులు సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానాలు, సుదీర్ఘ సంభాషణలలో స్థిరత్వం, ఇమెయిల్-పత్రాల విశ్లేషణను చేస్తుంది. డెవలపర్‌ల కోసం, గిట్‌హబ్ కోపైలట్, విజువల్ స్టూడియో కోడ్‌లోని దీర్ఘ, సంక్లిష్టమైన కోడింగ్ పనులను నిర్వహిస్తాయి. అజూర్ ఫౌండ్రీలోని కొత్త మోడల్ రౌటర్ పనితీరు, ఖర్చు ఆధారంగా ప్రశ్నను ఉత్తమ మోడల్‌కు సరిపోల్చుతుంది. కానీ ఈ ప్రకటన తర్వాత, సోషల్ మీడియా పై ఒక సంచలనం చెలరేగింది. నాదెళ్ల పోస్ట్ పై టెస్లా, స్పేస్ ఎక్స్ %జజుూ% ఎలోన్ మస్క్, మైక్రోసాఫ్ట్ ను సజీవంగా తినబోతోందని వ్యాఖ్యానించారు. %ూజూవఅూా×% తో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం కంపెనీకి హాని కలిగించవచ్చని మస్క్ సూచించాడు. అయితే, కొంతమంది నెటిజన్లు 2030 వరకు మోడళ్లను ఉపయోగించే, విక్రయించే హక్కులు మైక్రోసాఫ్ట్ కు ఉన్నాయని ఎత్తి చూపారు. ఎలన్ మస్క్‌కు సత్య నాదెళ్ల బదులిస్తూ, ప్రజలు 50 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు, అదే సరదా! ప్రతిరోజూ మనం కొత్తది నేర్చుకుంటాము, ఆవిష్కరణలు చేస్తాము, భాగస్వామ్యాలు చేసుకుంటాము. ఆయన అజూర్ లో గ్రోక్ 4 కోసం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గ్రోక్ 5 కోసం వేచి ఉండమని అన్నారు. నాదెళ్ల సానుకూలతను ప్రజలు ప్రశంసించారు, కొందరు ఆయన దౌత్య శైలిని భారత సంతతికి చెందిన %జజుూ% ల ప్రత్యేకతగా అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మక, ఆర్థిక బలాన్ని కూడా ప్రశంసించారు. చాలా మంది మస్క్ వ్యాఖ్యను అకాలమైనదిగా భావించారు. ప్రస్తుతం, మైక్రోసాఫ్ట్ %ూా×%లో తన పట్టును బలోపేతం చేసుకుంటోంది.

## వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఇక టోల్ ఛార్జ్ రూ.15లే.. ఆగస్ట్ 15 నుంచి అమలు!




ప్రతి ఒక్కరూ %ఖీూాఋుఁ్ర% వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదా? ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదు. అయితే, రోజువారీ ప్రయాణికులు చెల్లించే టోల్ ఛార్జీలను తగ్గించడం దీని లక్ష్యం. వార్షిక పాస్ కొనడానికి ఇష్టపడని వారికి, వారి ప్రస్తుత యథాతథంగాదేశంలోని వాహనదారులకు శుభవార్త తెలిపింది కేంద్రం. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక కీలక ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు.

### వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ధర రూ.3000

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు.

### వార్షిక పాస్ ప్రయోజనాలు:

కొత్త వార్షిక పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న %ఖీూాఋుఁ్ర%ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చొరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

### వార్షిక పాస్ కోసం ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి

ఆగస్టు 15 నుండి ఇప్పటికే ఉన్న వినియోగదారులు వార్షిక పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రాజ్‌మార్గ్ యాత్ర యాప్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ లేదా లను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.

### ఇది తప్పనిసరియా?

ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదా? ప్రతి ఒక్కరూ వార్షిక పాస్ పొందడం తప్పనిసరి కాదు. అయితే, రోజువారీ ప్రయాణికులు చెల్లించే టోల్ ఛార్జీలను తగ్గించడం దీని లక్ష్యం. వార్షిక పాస్ కొనడానికి ఇష్టపడని వారికి, వారి ప్రస్తుత యథాతథంగా పనిచేస్తుంది. టోల్ ప్లాజాలలో వర్తించే విధంగా వినియోగదారులు దీనిని సాధారణ లావాదేవీల కోసం ఉపయోగించాల్సి ఉంటుంది.

## పిల్లల కోసం ఎల్‌ఐసీలో అద్భుతమైన పాలసీ.. రోజుకు రూ.150 డిపాజిట్ చేస్తే రూ.26 లక్షలు




ఎల్ఐసీ జీవన్ తరుణ్ అనేది పిల్లల విద్య, భవిష్యత్తు ప్రణాళికలకు ఆర్థిక సహాయం అందించే బీమా పథకం. ఇది పొదుపు, రక్షణ రెండింటి ప్రయోజనాలను అందించే పరిమిత ప్రీమియం చెల్లింపు పథకం. ఈ పథకం కింద పాలసీదారుడు తన.. జీవవఋఅ ఋతీబఅ ౄశ్రీఖఅ%: ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదువుకోవాలని, సురక్షితమైన భవిష్యత్తును కలిగి ఉండాలని కోరుకుంటారు. కానీ చాలా సార్లు ఆర్థిక సమస్యలు పిల్లల కలలను నెరవేరకుండా చేస్తాయి. అటువంటి పరిస్థితిలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా "జీవన్ తరుణ్ పాలసీ" పిల్లలకు మెరుగైన భవిష్యత్తును భద్రపరచడానికి ఒక గొప్ప మార్గం. పిల్లల విద్య, యువత ముఖ్యమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పాలసీని ప్రత్యేకంగా రూపొందించారు. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 150 పెట్టుబడి పెట్టడం ద్వారా రూ. 26 లక్షల నిధిని సృష్టించవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.. ఎల్ఐసీ జీవన్ తరుణ్ పాలసీ అంటే ఏమిటి?ఎల్ఐసీ జీవన్ తరుణ్ అనేది పిల్లల విద్య, భవిష్యత్తు ప్రణాళికలకు ఆర్థిక సహాయం అందించే బీమా పథకం. ఇది పొదుపు, రక్షణ రెండింటి ప్రయోజనాలను అందించే పరిమిత ప్రీమియం చెల్లింపు పథకం. ఈ పథకం కింద పాలసీదారుడు తన బిడ్డకు 25 సంవత్సరాలు నిండే వరకు నిర్ణీత కాలానికి పెట్టుబడి పెడతాడు. ప్రతిఫలంగా పెద్ద మొత్తాన్ని పొందుతాడు.

### రోజుకు రూ.150 పెట్టుబడి పెట్టి 26 లక్షలు

ఈ పాలసీలో మీరు రోజుకు రూ. 150 మాత్రమే డిపాజిట్ చేస్తే ఒక నెలలో మొత్తం పెట్టుబడి రూ. 4,500 ఇన్వెస్ట్ చేస్తారు. ఈ మొత్తం ఒక సంవత్సరంలో రూ. 54,000. ఇప్పుడు మీరు ఈ పాలసీని బిడ్డకు 1 సంవత్సరం వయసులో ప్రారంభించి 25 సంవత్సరాలు కొనసాగించారని అనుకుందాం. పాలసీ చివరిలో మీరు రూ. 26 లక్షల వరకు మెచ్యూరిటీ మొత్తాన్ని పొందవచ్చు. ఇందులో సమ్ అష్యూర్డ్, వార్షిక బోనస్, చివరి అదనపు బోనస్ ఉంటాయి.

### పాలసీలో చేరడానికి వయోపరిమితి ఎంత?

ఈ పథకాన్ని పొందడానికి పిల్లల వయస్సు కనీసం 90 రోజులు. గరిష్ఠంగా 12 సంవత్సరాలు ఉండాలి. పిల్లల వయస్సు 12 సంవత్సరాలు పైబడి ఉంటే ఈ పథకాన్ని వారి కోసం తీసుకోలేరు. పాలసీ మొత్తం వ్యవధి పిల్లల వయస్సు ప్రకారం నిర్ణయిస్తారు.

### మీకు డబ్బు ఎప్పుడు వస్తుంది?

ఈ పాలసీ ప్రత్యేకత ఏంటంటే ఏదైనా కారణంగా మీరు మధ్యలో డబ్బును ఉపసంహరించుకోవచ్చు. బిడ్డకు 20 సంవత్సరాలు నిండినప్పుడు అప్పటి నుండి 24 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి సంవత్సరం కొంత మొత్తాన్ని డబ్బు తిరిగి పొందుతారు. దీని తరువాత, 25వ సంవత్సరంలో మీరు మెచ్యూరిటీ మొత్తాన్ని కలిపి పొందుతారు. ఇందులో మిగిలిన హామీ మొత్తం, అన్ని బోనస్‌లు ఉంటాయి.

### పన్ను మినహాయింపు, రుణ ప్రయోజనం:

ఈ పాలసీలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు ఆదాయపు పన్ను సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. అదే సమయంలో పాలసీ మెచ్యూర్ అయినప్పుడు లేదా ప్రమాదంలో మరణ ప్రయోజనం పొందినప్పుడు ఆ మొత్తం పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. ఎందుకంటే ఇది సెక్షన్ 10(10) కింద వస్తుంది.

## 100 కి.మీ రేంజ్.. కేవలం రూ.60 వేలకే.. మార్కెట్‌ను షేక్ చేసే ఈవీ

జెల్లో నైట్ ప్లస్ ముందుకు వాలుగా ఉండే ఆప్రాన్‌ను కలిగి ఉంది. దీనికి పెద్ద హెడ్‌లైట్, రెండు వైపులా టర్న్ ఇండికేటర్‌లు ఉన్నాయి. దీనికి సింగిల్-పీస్ సీటు, వెనుక వైపు టేపరింగ్ ఉన్న పదునైన డిజైన్ ఉంది.. భారతీయ ద్విచక్ర వాహన సంస్థ జెలో ఎలక్ట్రిక్ దేశంలోనే అత్యంత చౌకైన హై స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్ జెలో నైట్ం ను విడుదల చేసింది. ఈ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర కేవలం రూ. 59,990. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ధరలోపు కూడా కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ అన్ని లక్షణాలను అందిస్తోంది. ఈ స్కూటర్ 100 కి.మీ పరిధిని, క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన లక్షణాలను కలిగి ఉంది. దీనికి ఫాలో మీ హోమ్ హెడ్‌ల్యాంప్, ఛార్జింగ్ పోర్ట్, క్రూయిజ్ కంట్రోల్, పోర్టబుల్ బ్యాటరీ ఉన్నాయి. భద్రత కోసం దీనికి ముందు, వెనుక రెండింటిలోనూ డ్రమ్ బ్రేక్‌లు, హిల్ హోల్డ్ కంట్రోల్ ఉన్నాయి. ఈ స్కూటర్‌లో 1.8 పోర్టబుల్ (లిథియం ఫెర్రస్ ఫాస్ఫేట్) బ్యాటరీ ఉంది. ఇది 100 కి.మీ పరిధిని, థర్మల్ భద్రతను, ఇంట్లో సులభంగా ఛార్జింగ్‌ను అందిస్తుంది.



### గరిష్ట వేగం గంటకు 55 కి.మీ.:

ఈ స్కూటర్ 1.5% మోటారుతో పనిచేస్తుంది. ఇది ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్టంగా 55 %వేగాన్ని చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. అన్ని డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. అలాగే డెలివరీలు ఆగస్టు 20, 2025 నుండి ప్రారంభమవుతాయి. ఎలక్ట్రిక్ ప్రస్తుతం మార్కెట్లో నాలుగు యాక్టివ్ మోడళ్లను అందిస్తోంది, వాటిలో మూడు తక్కువ-స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు కాగా, ఒకటి - సర్టిఫైడ్ స్కూటర్

### డిజైన్ చాలా సులభం:

జెల్లో నైట్ ప్లస్ ముందుకు వాలుగా ఉండే ఆప్రాన్‌ను కలిగి ఉంది. దీనికి పెద్ద హెడ్‌లైట్, రెండు వైపులా టర్న్ ఇండికేటర్‌లు ఉన్నాయి. దీనికి సింగిల్-పీస్ సీటు, వెనుక వైపు టేపరింగ్ ఉన్న పదునైన డిజైన్ ఉంది. ఇది రెండు సింగిల్-టోన్ కలర్లలో లభిస్తుంది. నలుపు, తెలుపు, గ్రే, ఎల్లో కలర్స్‌లో అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది.

### స్కూటర్‌ను ప్రతిరోజూ ఉపయోగించవచ్చు:

ఈ ఆవిష్కరణ సందర్భంగా జెలో ఎలక్ట్రిక్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య బహేటి మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉపయోగించే వారికి ఈ స్కూటర్ అద్భుతంగా ఉంటుందని తెలిపారు. ఇందులో అద్భుతమైన భద్రతా ఫీచర్స్ ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని దీనిని తయారు చేసినట్లు చెప్పారు.

# మేక్‌మైట్రిప్ ప్రత్యేక ఆఫర్

## ఇంటర్నేషనల్ టికెట్లపై విడుతలవారీగా చెల్లింపులు




రవాణా సదుపాయాలు సమకూరుస్తున్న మేక్‌మైట్రిప్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి వినూత్న ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకట్టుకోవడంలో భాగంగా తమ ముందస్తు విమాన టికెట్ బుకింగ్ చేసుకున్నవారు ఒకేసారి చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని, విడతలవారీగా చెల్లిస్తే సరిపోతున్నదని వెల్లడించింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న సమయంలో విమాన టికెట్ చార్జిలో 10 శాతం నుంచి 40 శాతం మధ్యలో చెల్లిస్తే సరిపోతున్నదని, మిగతాది ప్రయాణానికంటే ముందు లేదా బుకింగ్ చేసుకున్న నాటినుంచి 45 రోజులు ఏది ముందువస్తే ఆ రోజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను ఎంచుకున్నవారు ఎలాంటి అదనపు చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని పేర్కొంది. విమానయాన రంగంలో ఇలాంటి ఫీచర్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారని, ప్రయాణికులు తమ అంతర్జాతీయ రూట్లకోసం ఒకేసారి చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీరికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టినట్లు మేక్‌మైట్రిప్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సౌజన్య శ్రీవాత్సవ తెలిపారు. ముఖ్యంగా అతిపెద్ద కుటుంబాలు లేదా గ్రూపులు తమ అంతర్జాతీయ బుకింగ్‌లపై ఒకేసారి మొత్తం చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త స్కీంతో వీరికి ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఎక్కువ మంది భారతీయులను అంతర్జాతీయ విమానాల బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ స్కీంనకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించిందని, ఒంటరిగా, జంటలు, కుటుంబాలు అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదన్నారు.

# బిగ్ సి లో సంక్రాంతి ఆఫర్లు



సంక్రాంతి ఆఫర్లను ఆవిష్కరిస్తున్న బిగ్ 'సి' సంస్థ ఫౌండర్ మరియు సి.యం.డి. శ్రీ యం. బాలు చౌదరి

ప్రముఖ మొబైల్ రిటైల్ దిగ్గజం బిగ్"సి'.. సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్‌తోపాటు రూ.5,999 విలువైన స్మార్ట్‌వాచ్, రూ.1,799 విలువైన ఎయిర్‌బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల మార్కెట్లోకి వచ్చిన ఒప్పో రెనో 13 మొబైల్ కొనుగోళ్లపై రూ.7,990 విలువ కలిగిన స్విస్ మిలిటరీ స్పీకర్‌తోపాటు ఏడాదిపాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

**స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.15 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్**

**బ్రాండెడ్ యాక్సెసరీస్‌పై 51 శాతం డిస్కౌంట్**

**వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు అవకాశం**

**ఐఫోన్ మొబైల్‌పై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**

**వివో-ఒప్పో మొబైళ్ల కొనుగోలుపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్**

**వన్‌ప్లస్, రియల్‌మీ మొబైళ్లపై రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**

**ఎంఐ మొబైళ్లపై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్**

**ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైళ్లు, స్మార్ట్‌టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేయవచ్చును.**

# ఉన్నట్టుండి పెరిగిన బంగారం ధర సడన్ షాక్ ఇచ్చిందిగా



గతేడాది బంగారం ధరలు కాస్త తగ్గుతూ వచ్చాయి. దీంతో మహిళలతో పాటు గోల్డ్ లవర్స్ కొనుగోళ్లకు చాలా ఆసక్తి చూపించారు. కొత్త ఏడాది పసిడి మరింత దిగొస్తుందని భావించారు. కొని దాచుకోవాలని భావించారు. మ్యారేజ్ సీజన్ సమయంలో ధరలు కొండెక్కుతాయి కాబట్టి ఇప్పుడే కొనేస్తే బెటర్ అని భావించారు. కానీ పసిడి తగ్గేదేలే అంటూ పరుగులు పెడుతోంది. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి కూడా గోల్డ్ రేట్స్ భారీగా పెరుగుతూ వస్తున్నాయి. ఇవాళ కూడా ధరలు పెరిగాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా కొండెక్కింది గోల్డ్. ప్రస్తుతం బంగారం ధరలు ఎంత ఉన్నాయి? గోల్డ్ రేట్స్ పెరగడానికి గల కారణాలు ఏంటి? అనేది ఇప్పుడు మనం చూద్దాం..

### గోల్డ్ పైకి.. సిల్వర్ కిందకు..!

నాల్రోజుల తర్వాత గోల్డ్ రేట్స్ స్వల్పంగా పెరిగాయి. హైదరాబాద్‌లో జనవరి 9, గురువారం ఉదయం చూసుకుంటే.. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.100 పెరిగి.. రూ.72 వేల 250 దగ్గరకు చేరింది. అదే 24 క్యారెట్ల స్వచ్ఛమైన పసిడి రేటు రూ.110 పెరిగి తులం రూ.78 వేల 820 పలుకుతోంది. తగ్గుతూ పోతున్న గోల్డ్ మళ్లీ ఊపందుకోవడానికి అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులే కారణమని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఇక, బంగారం ధరలు పెరిగినా.. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతూ సిల్వర్ లవర్స్‌ను ఆకర్షిస్తోంది. ఇవాళ హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,00,000 వద్ద ట్రేడింగ్ అవుతోంది. పైన పేర్కొన్న పసిడి, వెండి ధరలు గురువారం పొద్దున 7 గంటల టైమ్‌లో ఉన్నవి. వీటి ధరల్లో ఒక్కోసారి మధ్యాహ్నానికే మార్పులు రావొచ్చు. కాబట్టి స్థానికంగా రేట్లు తెలుసుకోవడం మంచిది.

# కాస్త.. రిటర్న్ చూడు గురూ!


పైసల ముచ్చట్లు

కాలం కన్నా వేగంగా మనిషి జీవితంతో ఆడుకుంటున్న వస్తువు ఏదైనా ఉందంటే.. అది డబ్బే! గుండె కూడా లబ్"డబ్బు' అంటూ నిమిషానికి అరవై కన్నా ఎక్కువసార్లు కొట్టుకుంటుందంటే మనిషికి మనీకి సంబంధం ఎంత స్ట్రాంగో అర్థం చేసుకోవచ్చు. అయితే బతకడానికి డబ్బు కావాలే కానీ, డబ్బే బతుకు కాకూడదు. ఈ సూక్ష్మాన్ని గ్రహించ లేక కొందరు కాసుల వేటలో జీవిత కాలాన్ని కరిగించేసుకుంటారు. ఈ సత్యాన్ని గుర్తించలేక కాణీ సంపాదించకుండా కాలాన్ని భారంగా గడిపేవాళ్లూ ఉంటారు.కానీ, ఈ రెండు వైఖరులూ తప్పే! మన పెట్టుబడి కాలానుగుణంగా వృద్ధి సాధించాలి. అందుకు ఏం చేయాలో? ఈ కొత్త సంవత్సరంలో ఎలా ముందుకు వెళ్లాలో తెలుసుకుందాం.. మనిషి సంపాదనకు గ్యారెంటీ లేదు. జీతభత్యాలు, వ్యాపారంలో లాభాలు పెరిగినంత కాలం ఏ ఇబ్బందీ ఉండదు. కానీ, పరిస్థితులు తారుమారైనప్పుడే డబ్బు విలువ తెలుస్తుంది. రూపాయిని కంటిపాప కన్నా జాగ్రత్తగా చూసుకుంటూ విలువైన జీవితాన్ని కోల్పోతున్నవారు ఎందరో ఉన్నారు. ఎంత కూడబెట్టినా.. ఇంకా ఇంకా సంపాదించాలని పరుగులు తీస్తుంటారు. రాబడి కోసం జీవితాన్ని త్యాగం చేసుకోవద్దు. మనం సంపాదించిన రూపాయి మన కోసం పనిచేసేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అంటే.. మనం పొదుపు, మదుపు చేసిన రూపాయి.. మన జీవితాన్ని కుదుపులకు గురికాకుండా అదుపు చేయగలగాలి. అలా జరగాలంటే దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశించి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలి. అంతేకానీ, క్విక్‌మనీ రేస్‌లో అదృష్టం పరీక్షించుకుంటానంటే కుదరదు.

### ద్రవ్యోల్బణం కొలమానం

రాబోయే లాభాలను దృష్టిలో ఉంచుకొనే ఇన్వెస్ట్ చేస్తారు. నష్టాలు వస్తాయని చెబితే ఎవరూ ఇన్వెస్ట్ చేయరు కదా! లాభం వస్తుందని నమ్మకం ఉంటేనే ముందుకొస్తారు. కానీ, ఆ రిటర్న్ ఎంతన్నది ప్రధానం. మనదేశంలో ద్రవ్యోల్బణం సుమారు ఏడు శాతంగా ఉంటున్నది. అంటే నిత్యావసరాల ధరల్లో ఏటా ఏడు శాతం పెరుగుదల కనిపిస్తుందన్నమాట! ఇంకా చెప్పాలంటే మన ఖర్చులు ప్రతి సంవత్సరం రమారమి ఏడు శాతం పెరుగుతాయి. ఈ మేరకు మన పెట్టుబడిపై వచ్చే రిటర్న్ ఏడు శాతంగానే ఉందనుకోండి.. అప్పుడు మీకు వచ్చే లాభశాతం సున్నా! ద్రవ్యోల్బణం కన్నా తక్కువ శాతం రిటర్న్ వచ్చే ఇన్వెస్ట్‌మెంట్ వల్ల మీ డబ్బు కరిగిపోతుంది తప్ప.. పెరగదు. అందుకే, మన ఇన్వెస్ట్‌మెంట్‌పై వచ్చే రిటర్న్ ఏడు శాతం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడే అది మేలైన పెట్టుబడి అవుతుంది. అప్పుడే మీ రూపాయి మరో రూపాయిని సంపాదిస్తున్నట్టుగా భావించాలి. దీర్ఘకాలం పెట్టుబడి అయితే మ్యూచువల్ ఫండ్స్ మంచి ఎంపిక. కనీసం 14 శాతం రిటర్న్ ఇక్కడ పొందే వెసులుబాటు ఉంటుంది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ మీద ఇన్వెస్ట్ చేసినా మంచిదే! ప్రతినెలా అద్దె రూపంలో ఆదాయం వస్తుంది! నెలవారీగా ఎలాంటి ఆదాయాన్ని ఇవ్వని స్థలం కన్నా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకోవడం మంచి పద్ధతి. బంగారం మీద ఇన్వెస్ట్‌మెంట్ కూడా 12 శాతం వరకు రిటర్న్ ఇస్తుంది. అయితే బంగారాన్ని బిస్కెట్ రూపంలో, బాండ్ రూపంలో కాకుండా.. ఆభరణాల రూపంలో కొనుగోలు చేయడం అవసరం. ఆ నగలను మీ ఇంట్లోవాళ్లు ధరించినప్పుడు వాళ్లు పొందే ఆనందాన్ని వెలకట్టలేం కదా! ఇలా రకరకాల రూపంలో ఇన్వెస్ట్ చేసి లాభాలు ఆర్జించొచ్చు.

### బీమా తర్వాతే ఏదైనా..

మీ జీవన సౌధానికి హెల్త్ ఇన్సూరెన్స్ పిల్లర్స్ లాంటివి. ఆ తర్వాత మీరు చేసే పెట్టుబడులు స్లాబుల్లాంటివి. పిల్లర్స్ లేకుండా ఎన్ని అంతస్తులు కడితే మాత్రం ఏం ప్రయోజనం? ఒక్క కుదుపుతోనే మీ జీవితం కుప్పకూలిపోతుంది. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి, మధ్యతరగతి, సగటు ఉద్యోగి అందరూ ఆరోగ్య బీమా కాన్సెప్ట్‌ను లోతుగా అర్థం చేసుకోవాలి. పాతికేండ్ల తర్వాత వైద్యానికయ్యే ఖర్చులను అంచనా వేసి.. ఆ మొత్తానికి ఇన్సూరెన్స్ తీసుకోవాలి. ముందుగా హెల్త్ ఇన్సూరెన్స్, తర్వాత కుటుంబ వ్యవహారానికయ్యే ఖర్చులు ఆ తర్వాతే ఇన్వెస్ట్‌మెంట్ గురించి ఆలోచించాలి. లేకపోతే ఊహించని ప్రమాదం జరిగి ఆస్పత్రిపాలైనా, దీర్ఘకాలిక వ్యాధిబారిన పడినా.. మీ కుటుంబం ఆర్థికంగా ఇరవై ఏండ్లు వెనకబడిపోతుందని గుర్తుంచుకోండి. కుటుంబసభ్యులు నలుగురు ఉన్నట్టయితే.. కోటి నుంచి కోటిన్నర రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం అవసరం. ఆరోగ్య బీమా విషయంలో పెద్దగా ఆలోచించి.. ఎక్కువ మొత్తానికి తీసుకుంటే మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చినవారు అవుతారు!

# మార్కెట్లను ముంచిన జీడీపీ


తీవ్ర ఊగిసలాటల మధ్య నష్టపోయిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నాలుగేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోనున్నదని కేంద్ర ప్రభుత్వం అంచనాలను విడుదల చేయడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన సూచీలు చివరకు నష్టాల్లో ముగిశాయి. కార్పొరేట్ల మూడో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు కూడా ప్రారంభంకానుండటం కూడా మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల ఉపసంహరణ కొనసాగుతుండటం, రూపాయి మరింత బలహీనపడటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 50.62 పాయింట్లు కోల్పోయి 78,148.49 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 18.95 పాయింట్లు కోల్పోయి 23,688.95 వద్ద నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించనుండటం, క్యూ3లో కార్పొరేట్లు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటం మార్కెట్లో తీవ్ర ఆటుపోటులకు లోనయ్యాయని, చివర్లో బ్లూచిప్ సంస్థల నుంచి లభించిన మద్దతుతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా బాండ్ ఈల్డ్‌లు పెరుగుతుండటం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, టీసీఎస్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, మారుతి లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.12 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.08 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే కన్స్యూమర్ డ్యూరబుల్ 1.86 శాతం నష్టపోగా, క్యాపిటల్ గూడ్స్ 1.34 శాతం, సర్వీసెస్ 1.26 శాతం, పవర్ 1.17 శాతం, యుటిలిటీ రంగ షేర్లు కుదేలవగా..ఎనర్జీ, ఐటీ, ఆయిల్అండ్‌గ్యాస్, రియల్టీ, టెక్, ఐటీ రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

### స్టాండర్డ్ గ్లాస్ ఐపీవో 182 రెట్ల బిడ్డింగ్‌లు

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. సంస్థ జారీ చేసిన షేర్ల కంటే 182.57 రెట్ల అధిక బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. రూ.410 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి సంస్థ జారీ చేసిన 2,08,29,567 షేర్లకుగాను 3,80,27,59,991 షేర్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ విభాగం నుంచి అత్యధికంగా 327 రెట్ల సబ్‌స్క్రిప్షన్ కాగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ 275 రెట్లు, రిటైల్ విభాగం 64 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. సోమవారం ప్రారంభమైన ఈ వాటా విక్రయం బుధవారం ముగిసింది. ఇష్యూ సైజ్ రూ.133-140 మధ్యలో నిర్ణయించింది.

### రూపాయి కకావికలం

రూపాయి కకావికలమైంది. వరుసగా రెండోరోజు బుధవారం ఒకేరోజు 17 పైసలు పడిపోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.91కి పడిపోయింది. అమెరికా కరెన్సీ డాలర్ మరింత బలోపేతం కావడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమండటం వల్లనే రూపాయి భారీగా పతనమైంది.

# 2030 నాటికి 17 కోట్ల కొత్త జాబ్స్ ఫ్యూచర్ జాబ్స్ నివేదికలో



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కూడా 'ఫ్యూచర్ జాబ్స్ రిపోర్ట్-2025'లో కీలక విషయాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిపింది. దీంతోపాటు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి రావచ్చని వెల్లడించింది. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తాజా ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ నివేదిక ప్రకారం భారతీయ కంపెనీలు ఏఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీల వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

### ఏ ఉద్యోగాలు హిట్

నివేదిక ప్రకారం 35% భారతీయ కంపెనీలు సెమీకండక్టర్లు, కంప్యూటింగ్ టెక్నాలజీ తమ వ్యాపారాన్ని పూర్తిగా మార్చగలవని విశ్వసిస్తున్నాయి. అయితే ఈ సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 20% మాత్రమే. అదేవిధంగా 21% భారతీయ యజమానులు క్వాంటం, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ముఖ్యమైనవిగా భావిస్తారు, ఇది ప్రపంచంలోని 12%గానే ఉంది. బిగ్ డేటా, మెషీన్ లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు భారతదేశంలో వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపింది. ఇవి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ట్రెండ్‌లకు సరిపోతాయని చెప్పింది. టాలెంట్ కొరతను ఎదుర్కొనేందుకు భారతీయ కంపెనీలు కొత్త పద్ధతులను అవలంబిస్తున్నాయని ప్రస్తావించింది.

### భారతదేశంలో నైపుణ్యాలకు డిమాండ్

67% కంపెనీలు కొత్త, విభిన్న టాలెంట్ పూల్స్‌పై దృష్టి సారిస్తున్నాయి. 30% కంపెనీలు డిగ్రీ షరతును తొలగించి నైపుణ్యాలకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ గణాంకాలు వరుసగా 47%, 19%గా ఉన్నాయి. నైపుణ్యాల డిమాండ్‌లో భారతదేశం, అమెరికా అగ్రస్థానంలో ఉన్నాయి. కానీ వ్యత్యాసం ఏమిటంటే అమెరికాలో ప్రజలు దాని అధ్యయనంపై ఆసక్తి చూపుతున్నారు. అయితే భారతదేశంలో కార్పొరేట్ కంపెనీలు తమ ఉద్యోగులకు నేర్పించడానికి పెట్టుబడి పెడుతున్నాయి.

### 2030 నాటికి భారతదేశంలో ఏమి మారుతుంది?

2030 నాటికి డిజిటల్ టెక్నాలజీల విస్తరణ, వాతావరణ చర్యలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంలో ఉద్యోగాలను పునర్నిర్మించగలవని నివేదిక సూచిస్తుంది. ఇది కాకుండా భారతదేశ యువత జనాభాకు ప్రధాన సహకారం ఉంటుంది. నివేదిక ప్రకారం రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ శ్రామిక శక్తిలో మూడింట రెండు వంతుల మంది భారతదేశం, ఆఫ్రికా వంటి ప్రాంతాల నుంచి ఉంటారు.

### ప్రపంచంలో ఉద్యోగాల పరిస్థితి

నివేదిక ప్రకారం 2030 నాటికి 170 మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఇదే సమయంలో 92 మిలియన్ల ఉద్యోగాలు కూడా కోల్పోతారు. అంటే 78 మిలియన్ల కొత్త ఉద్యోగాలు వచ్చే ఛాన్సుంది. కొత్త ఉద్యోగాలలో రైతులు, డెలివరీ డ్రైవర్లు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు వంటి జాబ్స్ ఉంటాయి. అదే సమయంలో కారణంగా క్యాషియర్, అడ్మిన్ అసిస్టెంట్ వంటి జాబ్స్ తగ్గుతాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న 40% నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. 63% మంది యజమానులు తమ వ్యాపారాన్ని మార్చడానికి ఇదే అతిపెద్ద అడ్డంకిగా భావిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త టెక్నాలజీలు, నైపుణ్యాలను అలవర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న వారికే భవిష్యత్‌లో ఉద్యోగాలు ఉంటాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ రేసులో భారత్ చేరడమే కాకుండా అనేక విధాలుగా ముందుందని తెలిపింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com